జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 204 విశాఖపట్నం ఆదివారం 10 ఏప్రిల్ 2022 8 పేజీలు వెల : 5.00

## పాత, కొత్త కలయికతో కొత్త కేబినెట్ : సజ్జల



అమరావతి : పాత, కొత్త కలయికతో కొత్త కేబినెట్ ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డి అన్నారు. సీఎం జగన్ తో భేటీ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేడు మధ్యాహ్నం వరకు కసరత్తు కొనసాగుతోందన్నారు. బీసీలకు ప్రధాన్యత ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. మహిళలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. కేబినెట్ కసరత్తు కొనసాగుతోందని, రేపు మధ్యాహ్నం తర్వాత కొత్త మంత్రుల జాబితా విడుదలవుతుందన్నారు.

**మంత్రి వర్గంలో బీసీలకు ఇంపార్టెన్స్..**

ఆంధ్రప్రదేశ్ నూతన కేబినెట్ ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైంది. ఏప్రిల్ 11న ఉదయం 11 గంటల 31 నిమిషాలకు మంత్రులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అనంతరం గవర్నర్, సీఎం జగన్‌తో కలిసి పాత, కొత్త మంత్రులు తేనీటి విందు కార్యక్రమంలో పాల్గొంటారు. ఇదిలా ఉండగా, ఏపీ కేబినెట్ పునర్ వ్యవస్థీకరణపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలోనే గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్‌ని కలిసి చర్చించిన సంగతి తెలిసిందే.

**మంత్రి వర్గం కూర్పుపై కసరత్తు..**

కొత్త మంత్రివర్గ కూర్పుపై ముఖ్యమంత్రి జగన్ ఫైనలైజ్? చేస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డితో జగన్ చర్చించారు. ఈనెల 11న (మిగతా 2లో..)

## మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి ముమ్మర ఏర్పాట్లు..

### సభా స్థలిని పరిశీలించిన అధికారుల బృందం



ఆంధ్రప్రదేశ్ లో కొత్త మంత్రి వర్గం ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. గుంటూరు జిల్లా వెలగపూడి సచివాలయం సమీపంలో నిర్వహించే సభ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. కాగా, ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ ముత్యాల రాజు, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాలరెడ్డి, ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్, శాసనమండలి సభ్యులు తలశిల రఘురాం, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి తో కలసి శనివారం పనులను పరిశీలించారు. 11వ తేదీన రాష్ట్ర నూతన మంత్రుల ప్రమాణ స్వీకారం సభ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి , రెవెన్యూ డివిజన్ అధికారి ప్రభాకర్ రెడ్డి ఇతర అధికారులకు సూచించారు.



## కరెంటు కోతలతో కటకట..

### ఆందోళనలో పరిశ్రమల యాజమాన్యం

అమరావతి, : కోవిడ్ కారణంగా కుదేలైన పారిశ్రామికరంగం ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. తాజాగా డిస్కంలు తీసుకున్న నిర్ణయం పరిశ్రమలకు శరాఘాతంగా మారనున్నది. ఉత్పత్తులను పెంచుకునేందుకు యత్నిస్తున్న పారిశ్రామికరంగంపై విద్యుత్ పిడుగు పడింది. శుక్రవారం నుంచే అమలుకు డిస్కంల అధికారులు చర్యలు చేపట్టారు. రానున్న రోజుల్లో ఇది ఇది ఈ రంగంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈమేరకు భారత పరిశ్రమల శాఖ ప్రభుత్వానికి లేఖ కూడా రాసింది. విద్యుత్ కోతలతో రాష్ట్రం అల్లాడిపోతోంది. పల్లె జనం కరెంటు లేక అల్లాడిపోతున్నారు. రోజులో ఎన్నిగంటలు ఉంటుందో.. ఎప్పుడు వస్తుందో..ఎప్పుడు పోతుందో తెలియక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక రాష్ట్ర తలసరి ఆదాయంలో వ్యవసాయం తరువాత ముఖ్య భూమిక పోషించే పారిశ్రామిక రంగం కుదేలయ్యే పరిస్థితి నెలకొన్నది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలకు పవర్ హాలిడే ప్రకటించింది. సాధారణంగా పరిశ్రమలు ఒక రోజు కార్మికుల కోసం సెలవులు ప్రకటిస్తాయి. దీనికి అదనంగా మరో రోజు ప్రకటించాలి. అంటే వారానికి రెండు రోజులు మూతపడనున్నాయి. అదేవిధంగా నిరంతరాయంగా పనిచేసే పరిశ్రమలు తాము వినియోగిస్తున్న విద్యుత్తులో కేవలం 50 శాతం మాత్రమే వాడుకోవాలి. ఇది ఆ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు కరెంటు కోతలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. బాలింతలు చంటి పిల్లలతో ఇబ్బందులు పడుతున్నారు. టార్చి లైట్ల వెలుతురులోనే వైద్యం చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని కరెంటుతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలం నారావారి పల్లెలో కరెంటు లేదు. ఉక్కపోతతో రోగులు అల్లాడి పోతు న్నారు. ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకూ కోతలు తప్పవని విద్యుత్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. చిత్తూరు జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కష్టాలు వెంటాడుతుంటే కృష్ణా జిల్లాలో విద్యుత్ వృథా అవుతోంది. మచిలీపట్టణం (మిగతా 2లో..)

## మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదిగా హాఫీజ్ సయీద్ కుమారుడు..



ముంబయి పేలుళ్ల సూత్రధారి, లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ కుమారుడు తల్హా సయీద్‌ను పేరును మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో చేరుస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ శనివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. 'తల్హా సయీద్ ఉగ్ర కార్యకలాపాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నాడని మేం విశ్వసిస్తున్నాం. అందుకే, చట్టవ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టం, 1967 కింద అతడిని ఉగ్రవాదిగా ప్రకటిస్తున్నాం" అని కేంద్ర హోంశాఖ తెలిపింది. భారత ప్రభుత్వం ప్రకటించిన ఉగ్రవాదుల జాబితాలో తల్హా 32వ వ్యక్తి. ఇదే జాబితాలో హాఫీజ్ సయీద్ పేరు కూడా ఉంది. 46ఏళ్ల తల్హా సయీద్ పాకిస్థాన్‌లోని లాహోర్‌లో జన్మించాడు. తండ్రి స్థాపించిన లష్కరే తోయిబా ముఠాలో సీనియన్ నాయకుడైన తల్హా.. ఈ సంస్థ క్లెరిక్ విభాగానికి హెడ్‌గా వ్యవహరిస్తున్నాడు. భారత్, ఆఫ్గనిస్థాన్‌లో లష్కరే తోయిబా నియామకాలు, నిధుల సేకరణ, దాడులకు కుట్ర రచించడం వంటి కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం.

## రైతాంగ సమస్యలపై పోరాడుతాం: సోము వీర్రాజు




విశాఖపట్నం: ఉత్తరాంధ్ర జిల్లాల్లో రైతాంగ సమస్యలపై పోరాడుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ప్రకటించారు. 'జలం కోసం ఉత్తరాంధ్ర జనపోరు' యాత్రలో భాగంగా సోము వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌కు పత్రికల్లో ప్రకటనలపై వున్న శ్రద్ధ... రైతుల సమస్యల పరిష్కారంలో లేదని విమర్శించారు. ఉత్తరాంధ్రలో సాగునీటి ప్రాజెక్టులు దెబ్బతిని, వ్యవసాయం కలిసిరాకపోవడంతో రైతులు వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే సాగునీటి ప్రాజెక్టులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సోము వీర్రాజు పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు సీఎం జగన్ శ్రీరామ నవమి శుభాకాంక్షలు



అమరావతి: శ్రీరామ నవమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అటు భద్రాద్రి, ఇటు ఒంటిమిట్టలో.. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇంటింటా ఈ పర్వదినాన్ని, రాములవారి కళ్యాణాన్ని వైభవంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ అన్ని శుభాలు కలిగేలా శ్రీ సీతారాముల అనుగ్రహం లభించాలని సీఎం జగన్ అభిలషించారు.

## ప్రశ్నాపత్రాల లీకేజీపై విద్యాశాఖ సీరియస్..




అమరావతి, : పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షా పత్రాల లీకేజీ వ్యవహారంపై పాఠశాల విద్యాశాఖ సీరియస్‌గా దృష్టి సారించింది. ప్రీ ఫైనల్ పరీక్ష ప్రారంభానికి ముందే ప్రశ్నాపత్రాలు యూట్యూబ్‌లో ప్రత్యక్షం కావడానికి కారణాలెవరనే అంశంపై అంతర్గత విచారణ జరుపుతోంది. మరోవైపు ప్రశ్నాపత్రాల ముద్రణ జిల్లా కామన్ పరీక్షల బోర్డ్‌ల ఆధ్వర్యంలో జరుగుతాయి కనుక అన్ని జిల్లాలలో కేసులు నమోదు చేయించినట్లు- పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే పరీక్షా పత్రాలను చట్ట విరుద్ధంగా పరీక్షకు ముందుగా యూట్యూబ్‌లో పెడుతున్న అనుమానితుని వివరాలను విజయవాడ సైబర్ క్రైం పోలీసులు కనిపెట్టినట్లు సమాచారం ఉందన్నారు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రశ్నా పత్రాలు అప్లోడ్ చేస్తున్న అనుమానితుడు కడపకు చెందిన వాడిగా గుర్తించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు ఉమ్మడి ప్రశ్న పత్రం ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేస్తూ ప్రశ్న పత్రాలను పరీక్షా ప్రారంభ సమయానికన్నా (మిగతా 2లో..)

## పార్టీల ఉచిత హామీలు.. ఎన్నికల సంఘం ఏం చెప్పిందంటే




ఢిల్లీ : రాష్ట్ర ప్రభుత్వాలు, పార్టీలు ప్రకటించే ఉచిత పథకాల్ని అడ్డుకోలేమని స్పష్టం చేసింది ఎలక్షన్ కమిషన్. చట్టంలో సరైన మార్పులు చేయకుండా, పార్టీలు, ప్రభుత్వాలపై చర్యలు తీసుకోలేమని చెప్పింది ఈసీ. ఉచిత పథకాలు ప్రకటిస్తున్న రాజకీయ పార్టీలపై చర్యలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టులో దాఖలైన ఒక పిటిషన్ విచారణ సందర్భంగా ఈసీ ఈమేరకు అఫిడవిట్ సమర్పించింది. "పార్టీలు ఎన్నికలకు ముందు.. లేదా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చే ఉచిత పథకాల్ని నియంత్రించడం సాధ్యంకాదు. ఆ పథకాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం చూపినాసరే వాటిని అడ్డుకోలేం. ఉచిత పథకాల విషయంలో అంతిమ నిర్ణయం తీసుకోవాల్సింది రాష్ట్ర ఓటర్లే. చట్టంలో మార్పులు చేయకుండా, ఈ విషయంలో పార్టీలను నియంత్రించాలనుకుంటే అది ఎలక్షన్ కమిషన్ అధికారాల్ని పరిధిదాటి ఉపయోగించినట్లే అవుతుంది" అని ఈసీ తన అఫిడవిట్‌లో పేర్కొంది. అయితే, ఈ విషయంలో చట్టంలో మార్పులు తీసుకురావాలని కోరుతూ కేంద్రానికి కొన్ని సూచనలు చేశామని చెప్పింది. 2016లో దాదాపు 47 ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఉచిత హామీలు ఇస్తున్న పార్టీలపై చర్యలు తీసుకోవాలని, పార్టీ గుర్తు రద్దు చేయాలని కోరుతూ గత జనవరి 25న సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా, ఈసీ తాజా అఫిడవిట్ సమర్పించింది. రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న ఉచిత హామీల వల్ల ఆర్థిక పరిస్థితి దిగజారుతోందనే విమర్శలు ఇటీవలి కాలంలో ఎక్కువగా వినిపిస్తున్న సంగతి తెలిసిందే.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# కరెంటు కోతలతో కటకట..

(మొదటి పేజీ తరువాయి)
పోతేపల్లి జ్యుయలరీ పార్కు వద్ద పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. తెల్లవారి గంటలు గడుస్తున్నా విద్యుత్ వీధి దీపాలను ఆర్పేందుకు సిబ్బందే రాకపోవడం గమనార్హం. దీంతో జనం మండిపడుతున్నారు. మరోపక్క అక్కడే కరెంటు లేక వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కరెంటు వృథా అవుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

**ప్రకాశం జిల్లాలో గ్రానైట్ పరిశ్రమల పరిస్థి ఇలా :**

ఇక ప్రకాశం జిల్లాలో కరెంటు కష్టాలు మరింతగా పెరుగుతున్నాయి. గడచిన వారం రోజులుగా పల్లె, పట్టణం అనే తేడా లేకుండా గంటల కొద్దీ కోతలు విధిస్తున్నారు. అధికారికంగా ఫలానా సమయం అని ఎక్కడా చెప్పడం లేదు. కరెంటు ఎప్పుడు వస్తుందో..ఎప్పుడు పోతుందో ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ అధికారులు, సిబ్బందికి కూడా పరిస్థితి అర్ధంకాని పరిస్థితి నెలకొంది. అనధికారిక విద్యుత్ కోతలు గ్రానైట్ పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. చీమకుర్తి, మర్రిచెట్లపాలెం ప్రాంతంలో సుమారు 700లకు పైగా ఫ్యాక్టరీల్లో వేలాదిగా ఉపాధి పొందుతున్నారు. కరెంటు కోతతో ఉత్పత్తికి బ్రేక్ పడుతోంది. కరెంటు లేక ఖాళీగా కూర్చోవల్సి వస్తోంది. ఈ పరిస్థితి యజమానులకు తలనొప్పిగా మారింది. ఐదు గంటలకుపైగా విద్యుత్ కోతలు విధిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన పవర్ హాలీడే గ్రానైట్ పరిశ్రమను సంక్షోభం దిశగా తీసుకెళ్తుందని ఆందోళన వ్యక్తమవుతోంది.

**గ్రానైట్ పరిశ్రమకు శరాఘాతమే..**

చిన్న పరిశ్రమలు మార్కెటింగ్ లేక, ప్రొడక్షన్ లేక ఒక్క పూట మాత్రమే నడుపుతున్నారు. ఈ పరిస్థితుల్లో విద్యుత్ కోతలు విధిస్తే అదికూడా లేకపోతే తమకు ఆర్థిక నష్టాలు తప్పవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గడచిన రెండేళ్ల కాలంలో కోవిడ్ మూలంగా పరిశ్రమలు తెరచుకోలేదని, ఇప్పుడిప్పుడే ఆపరిస్థితుల నుండి బయటపడుతున్నారు. ఇప్పుడు విద్యుత్ వాడకంలో నిషేధం విధిస్తూ తీసుకున్న నిర్ణయాలు అన్ని రకాల పరిశ్రమలు ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తాయని ఇవి తమక శరాఘాతమేనంటూ పరిశ్రమల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కరోనా రుణాలు తీసుకున్నామని, వాటిని కట్టాలంటే కరెంటు కష్టాలు తప్పితేనే సాధ్యమవుతుందని వారు పేర్కొంటున్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరుతున్నాయి. ఉన్న ఉద్యోగులంతా కంపెనీ ఉద్యోగులు కావడంతో వారికి పనిచేసినా, చేయకపోయినా వేతనాలు చెల్లించాల్సి ఉంటుందంటున్నారు. అదే సమయంలో విద్యుత్ కోతలు విధించినా తమకు కనీస ఛార్జీలు తగ్గించరని నిర్వాహకులు చెబుతున్నారు.

**చిత్తూరు జిల్లాలో ఇలా..**

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా (తిరుపతి, చిత్తూరు)లో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఉన్నాయి. అటు- శ్రీసిటీ- పరిధిలో ఇప్పటికే 27 దేశాలకు చెందిన 185 పరిశ్రమలు తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గత ప్రభుత్వం ఈఎంసీ-1, ఈఎంసీ-2 పేరుతో రేణిగుంట విమానాశ్రయం ప్రాంతంలో ఏర్పాటు- చేసింది. ఇక్కడ చరవాణుల ఉత్పత్తి సంస్థలతో పాటు- సీసీ కెమెరాలు, టీ-వీలు తయారు చేసే సంస్థలు ఉన్నాయి. శ్రీసిటీ-లో ఫాక్సాన్ పేరుతో చరవాణుల అసెంబ్లింగ్ యూనిట్ ఉంది. డిక్సన్, సెల్కాన్, వింగ్లిక్ వంటి సంస్థలు ఉన్నాయి. ఒక్క ఫాక్సాకాన్లోనే 10 వేల మంది కార్మికులు పనిచేస్తుంటారు. ఇవన్నీ 24 గంటలపాటు- మూడు షిష్ట%అ%్లల్లో పనిచేస్తాయి. ఈ పరిశ్రమలు కేవలం 50 శాతం విద్యుత్తును మాత్రమే వాడుకోవాలి. ఇప్పుడు నగానికి ఉత్పత్తిని తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మూడు షిఫ్టులతో నడిచే పరిశ్రమలు సుమారు 300 వరకు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ఇవన్నీ ప్రపంచ వ్యాప్తంగా పేరున్న సంస్థలు. ఇవీ ఇకపై సిబ్బందిని తగ్గించుకోవాల్సి వస్తుంది.

**ప్రభుత్వానికి భారత పరిశ్రమల సమాఖ్య లేఖ..**

రాష్ట్ర ప్రభుత్వానికి విద్యుత్ సంక్షోభంపై భారత పరిశ్రమల సమాఖ్య శనివారం లేఖ రాసింది. అకస్మాత్తుగా పవర్ హాలీడే ప్రకటించడంతో పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపింది. కోవిడ్ తరువాత కోలుకుంటున్న పరిశ్రమలకు మరోసారి ఇబ్బందులు మొదలయ్యాయని సీఐఐ లేఖలో స్పష్టంచేసింది. పారిశ్రామిక వర్గాలతో చర్చించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఫెరోఅల్లాయిస్, ఫార్మా, అగ్రి బేస్డ్ పరిశ్రమలకు పవర్ హాలీడేతో చాలా నష్టం జరగడంతోపాటు అనేక ఇబ్బందులు ఎదురవుతాయని వెల్లడించింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 40 శాతం మేర ప్రభావితమవుతారని సీఐఐ తన లేఖలో ప్రభుత్వానికి తెలిపింది. విద్యుత్ సంక్షోభం ముదిరితే పరిశ్రమలు మూత పడటం ఖాయమని పేర్కొంది.

**పరిశ్రమలు మూత పడటం ఖాయం : సీఐఐ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ తిరుపతిరాజు..**

రాష్ట్ర ప్రభుత్వం అకస్మాత్తుగా ప్రకటించిన విద్యుత్ కోతలు సరైన నిర్ణయం కాదు. ముందుగా దీనిపై సరైన కసరత్తు చేయకపోడం వల్లే ఈ పరిస్థితిలు నెలకొన్నాయి. దీనివల్ల పారిశ్రామికంగా ఎంతో నష్టం జరుగుతుంది. విద్యుత్ లేకుండా ఏ పరిశ్రమ కూడా నడవదు. అందులో కేటగిరైజేషన్ ఆఫ్ పవర్.. కింద కొన్నియూనిట్లు 24 గంటలు నడుస్తాయి. కొన్ని యూనిట్లకు ఈరోజు మెటీరియల్ ఇస్తే మూడు రోజుల తరువాత ప్రొడక్షన్ ఇస్తారు. ఇటువంటి దానిని షడన్గా ఆపేస్తే జరిగే పనికాదు. కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) తరపున విషయాలను ఛీఫ్ సెక్రటరీ, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం.ఇప్పుడిప్పుడే కరోనా నుండి కోలుకుంటున్న పరిస్థితి నెలకొంది. అటువంటి పరిశ్రమల ఇండస్ట్రీపై దెబ్బవేస్తే కోలుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఇలా పరిశ్రమ తెరుకోలేకపోతే కార్మికులు రోడ్డుపాలవుతారు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైన తీవ్ర ప్రభావం పడుతుంది. జనరేటర్ ఆన్చేస్తే యూనిట్కు రూ. 25 పడుతుంది. ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న 40 శాతం ప్రజల జీవన పరిస్థితి అస్థవ్యస్థంగా మారుతుంది.

## అంచనాలకు మించి ఆదాయపు పన్ను

**27.07 లక్షల కోట్ల పన్నులు వసూళ్లు**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9, : మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో పన్ను వసూళ్లు రికార్డు స్థాయికి చేరినట్లు కేంద్ర రెవెన్యూశాఖ కార్యదర్శి తరుణ్ బజాజ్ తెలిపారు. 2021-22 ఆర్థిక ఏడాదిలో మొత్తం రూ.27.07 లక్షల కోట్ల పన్నులు వసూలైనట్లు వెల్లడించారు. ఇది బడ్జెట్ అంచనా వేసిన రూ.22.17 లక్షల కోట్లతో పోలిస్తే అధికమని వివరించారు. ప్రత్యక్ష పన్నుల పరిధిలోకి వచ్చే వ్యక్తి ఆదాయపు పన్ను, కార్పొరేట్ పన్నులు కలిపి రూ.14.10 లక్షల కోట్లు వచ్చినట్లు తరుణ్ బజాజ్ తెలిపారు. బడ్జెట్అంచనాలతో పోలిస్తే ఇది రూ.3.02 లక్షల కోట్లు ఎక్కువని పేర్కొన్నారు. రూ.1.88 లక్షల కోట్ల ఎక్సైజ్ డ్యూటీతో కలుపుకొని మొత్తం పరోక్ష పన్నులు రూ.12.90 లక్షల కోట్లు వసూలైనట్లు తెలిపారు. బడ్జెట్లో వీటిని రూ.11.02 లక్షల కోట్లుగా అంచనా వేసినట్లు వెల్లడించారు. ప్రత్యక్ష పన్నుల్లో 49 శాతం, పరోక్ష పన్నుల్లో 30 శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపారు. జీడీపీలో పన్నుల వాటా 11.7 శాతం పెరిగినట్లు పేర్కొన్నారు. 1999 తర్వాత ఇదే అత్యధిక వృద్ధి అని వివరించారు.ఏప్రిల్ 01, 2022 నాటికి కోటి మందికి పైగా ఇండివిడ్యూవల్స్ నుంచి రూ. 8.40 లక్షల కోట్లకు పైగా బకాయి ఉందని ఆర్థిక మంత్రిత్వ శాఖ మంగళవారం రాజ్యసభకు తెలియజేసింది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వద్ద రూ. 21,000 కోట్లకు పైగా క్లెయిమ్ చేయని సొమ్ము ఉందని ఈ సందర్బంగా వెల్లడించింది. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఒక వ్రాతపూర్వక సమాధానంలో, కార్పొరేట్ పన్ను కాకుండా ఇతర ఆదాయంపై పన్నులు ఈఆ2019-20లో రూ. 4.80 లక్షల కోట్ల నుంచి ఈఆ2020-21లో రూ. 4.70 లక్షల కోట్లకు పడిపోయాయని తెలిపారు. అయితే.. ఇది ఈఆ2018-19లో రూ. 4.61 లక్షల కోట్ల కంటే ఎక్కువగానే ఉందని గణాంకాలు చెబుతున్నాయి.ఆదాయపు పన్ను చట్టం-1961లోని నిబంధనల ప్రకారం ప్రభుత్వం బాకీ ఉన్న పన్నులను త్వరితగతిన రికవరీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. వార్షిక కేంద్ర కార్యాచరణ ప్రణాళిక పత్రంలో భాగంగా పన్నుల బకాయిల రికవరీ వ్యూహాలు, లక్ష్యాలు నిర్దేశించినట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ తెలిపింది. వ్యక్తిగత లావాదేవీ ప్రకటన వంటి డేటాబేస్లు, ఈఎఆ-ఎఔఆ వంటి ఇతర ఏజెన్సీల ద్వారా నిర్వహించబడేవి రికవరీ కోసం ఆస్తుల గుర్తింపు, ఏదైనా రీఫండ్ బకాయి ఉన్నట్లయితే, ప్రక్రియ ప్రకారం బాకీ ఉన్న డిమాండ్కు సర్దుబాటు చేయబడుతుందని ఆయన చెప్పారు. ఎల్ ఐసీ తన వెబ్సైట్లో అన్క్లెయిమ్ చేయని మొత్తాలకు సంబంధించిన సమాచారాన్ని ఉంచిందని, పాలసీదారులు/చట్టపరమైన వారసులు తమ పాలసీ నంబర్తో క్లెయిమ్ చేయని మొత్తాలను వెబ్సైట్లో తనిఖీ చేసుకోవచ్చని వివరించారు. డిసెంబర్ 31, 2021 నాటికి, వ్యక్తిగత, సమూహ వ్యాపార పాలసీల ప్రకారం, క్లెయిమ్ చేయని (10 సంవత్సరాలకు మించని కాలానికి) రూ. 21,336.28 కోట్ల మొత్తాన్ని కలిగి ఉందని ఒఎఅ తెలియజేసింది. దీనికి తోడు సెప్టెంబర్ 20, 2021 వరకు.. క్లెయిమ్ చేయని (10 సంవత్సరాలకు పైగా) రూ. 1,255.66 కోట్ల మొత్తాన్ని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ ఫండ్ కి బదిలీ చేశారు.

## సప్తగిరి ఎక్స్ ప్రెస్ లో అర్ధరాత్రి దోపిడి


అనంతపురం:అనంతపురం జిల్లా గుత్తి మండలం తురకపల్లి గ్రామ సమీపంలోని రైల్వే స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి దోపిడి జరిగింది. రైల్వే సిగ్నల్ కట్ చేసి తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే ఎక్స్ ప్రెస్ రైల్లో దోపిడి చేసిన దుండగులు. ప్రయాణికుల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. బాధితులు కర్నూల్ జిల్లా డోన్ రైల్వే స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. అనంతపురం జిల్లా గుత్తి మండల పరిధిలోని తురకపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో దుండగులు సిగ్నల్ తీగలను కత్తిరించారు. దీంతో సిగ్నల్ లేకపోవడంతో స్టేషన్ ఔటర్ లో ఆగిపోయింది. వెంటనే దుండగులు బోగి లోకి చొరబడి మారణాయుధాలను చూపించి ప్రయాణికులను దోచుకున్నారు. వారి నుంచి నగదు, బంగారు నగలు లాక్కున్నారు. ఎంత మొత్తం దోపిడీ జరిగిందో వివరాలు తెలియరాలేదు. ఆరు తులాల బంగారం, నగలు దుండగులు దోచుకున్నట్టు ప్రాథమిక సమాచారం. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులతోపాటు సివిల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. దుండగుల కోసం గాలించారు. అనంతరం తురకపల్లి స్టేషన్ మాస్టర్ రైలుకు సిగ్నల్ ఇచ్చి పంపారు.

## పార్స్ గుంటూరు టౌన్ యువజన విభాగం అధ్యక్షులుగా షేక్ సులేమాన్ నియామకం




ఏప్రిల్ 09 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) గుంటూరు టౌన్ యువజన విభాగం అధ్యక్షులు గా షేక్ సులేమాన్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ కటికల రవికుమార్, గుంటూరు టౌన్ ప్రెసిడెంట్ యువజన విభాగం అధ్యక్షులు గా షేక్ సులేమాన్ ను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు. షేక్ సులేమాన్ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ గుంటూరు టౌన్ ఎన్జీవో హ్యూమన్ రైట్స్ అధ్యక్షులుగా షేక్ కరీమున్నీసా నియామకం




ఏప్రిల్ 09 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) గుంటూరు టౌన్ ఎన్జీవో హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు గా షేక్ కరీమున్నీసా నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ కటికల రవికుమార్, గుంటూరు టౌన్ ఎన్జీవో హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు గా షేక్ కరీమున్నీసా ను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు. షేక్ కరీమున్నీసా నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ గుంటూరు టౌన్ ఎన్జీవో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా షేక్ షకీరా నియామకం




ఏప్రిల్ 09 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) గుంటూరు టౌన్ ఎన్జీవో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా షేక్ షకీరా నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ కటికల రవికుమార్, గుంటూరు టౌన్ ఎన్జీవో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా షేక్ షకీరా ను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు. షేక్ షకీరా నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పాత, కొత్త కలయికతో కొత్త కేబినెట్ : సజ్జల

(మొదటి పేజీ తరువాయి)
ఉదయం 11గంటల 31 నిమిషాలకు మంత్రివర్గ ప్రమాణస్వీకారం జరిగే అవకాశం ఉంది. అదివారం సాయంత్రానికి కానీ అధికారికంగా కొత్త మంత్రులకు లేఖలు వెళ్లవొచ్చని తెలుస్తోంది. ఆ తర్వాత వ్యక్తిగతంగా సీఎంవో నుంచి అధికారులు ఫోన్లు చేసి సమాచారం ఇవ్వనున్నారు. పాత కేబినెట్లో 8 నుంచి 10 మంది వరకూ కొనసాగే చాన్సెస్? ఉన్నట్టు తెలుస్తోంది. కుల సమీకరణలు, కొత్త జిల్లాలను పరిగణనలోకి తీసుకుని మిగతా వారిని ఎంపిక చేస్తున్నట్లు సమాచారం. మంత్రుల ప్రమాణ స్వీకారానికి అతిథులకు అధికారులు ఆహ్వానాలు పంపుతున్నారు.

**పాత, కొత్త మంత్రులతో సీఎం జగన్ తేనీటి విందు**

ఏప్రిల్ 11న ఏపీ మంత్రివర్గం పునర్ వ్యవస్థీకరణ నేపథ్యంలో పాత, కొత్త మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి, గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తేనీటి విందులో పాల్గొననున్నారు. మంత్రుల ప్రమాణ స్వీకారం అనంతరం తేనీటి విందు కార్యక్రమం ఉంటుంది. నూతన మంత్రుల ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్లు, అధికారులకు ఆహ్వానాలు పంపారు. కార్యక్రమంలో పాల్గొనే వారికి Aa, A1, A2, B1, B2 కేటగిరీలుగా పాసులు జారీ చేశారు.

ఇక.. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో భేటీ అనంతరం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ నూతన కేబినెట్ ఏర్పాటుపై కసరత్తు కొనసాగుతుందని, అన్ని అంశాలను సీఎం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పాత, కొత్త కలయికతో కేబినెట్ ఉంటుందని స్పష్టం చేశారు. ఆదివారం మధ్యాహ్నం వరకు కసరత్తు కొనసాగుతుందని తెలిపారు. కాబోయే మంత్రులకు ఆదివారం ఫోన్ ద్వారా సమాచారం తెలియజేస్తామన్నారు. కేబినెట్లో బీసీలకు, మహిళలకు సముచిత స్థానం ఉంటుందని పేర్కొన్నారు. రాజీనామాలు అందరివీ గవర్నర్ వద్దకు వెళ్తాయని, మళ్లీ కొత్తగా ప్రమాణ స్వీకారం ఉంటుందని సజ్జల తెలిపారు. ఇదిలా ఉండగా, శుక్రవారం రాత్రి సుమారు రెండు గంటల పాటు సీఎం జగన్ తో సమావేశమైన సజ్జల శనివారం మరోసారి భేటీ అయ్యారు.

## ప్రశ్నాపత్రాల లీకేజీపై విద్యాశాఖ సీరియస్..

(మొదటి పేజీ తరువాయి)
ముందుగా బహిర్గతం చేయడం, సామాజిక మాధ్యమాలలో ఉంచడం పరీక్ష నిర్వహణా చట్టాలకు విరుద్ధమని, వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. తొలుత ప్రశ్నాపత్రం వెలుగు చూసిన కడప పోలీస్ స్టేషన్లో, అలాగే అన్ని జిల్లాల్లో పోలీసులకు జిల్లాల విద్యాశాఖ అధికారులు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ప్రశ్నాపత్రాల విషయంలో జిల్లాల విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలన జరపాలని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.

## తిరుమల భక్తులకు విజ్ఞప్తి

తిరుమల, ఏప్రిల్ 09:తిరుపతిలోని కౌంటర్లలో శనివారం సర్వదర్శనం టోకెన్లు పొందిన భక్తులకు ఏప్రిల్ 12వ తేదీ మంగళవారం నాటికి దర్శన స్లాట్ లభిస్తోంది. మంగళవారం నాటి స్లాట్ పూర్తి కాగానే టోకెన్ల జారీ నిలిపివేయడం జరుగుతుంది. భక్తుల అధిక రద్దీ కారణంగా బుధవారం నాటి సర్వదర్శనం టోకెన్లు ఒక రోజు ముందు అనగా మంగళవారం మధ్యాహ్నం నుండి తిరుపతిలోని ఆయా కౌంటర్లలో కేటాయించడం జరుగుతుంది. కాగా, ఆది, సోమవారాల్లో దర్శన టోకెన్లు కేటాయించబడవు. భక్తులు ఈ విషయాన్ని గమనించి తదనుగుణంగా తమ తిరుమల యాత్ర ప్రణాళిక రూపొందించుకోవాలని టీటీడీ కోరింది.

## కరెంటు చార్జీలపై మడమ తిప్పిన జగన్



నరసాపురం, ఏప్రిల్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) : బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని ఒకటి నుండి నాలుగు వార్డులలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ తెదేపా యువనేత, ఎన్ఆర్ఐ కొవ్వలి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంచారు. పొత్తూరి రామరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఎన్నికలకు ముందు కరెంట్ చార్జీలను తగ్గిస్తానని హామీ ఇచ్చి నేడు మాటతప్పి మడమతిప్పి మూడేళ్ల కాలంలో ఏడు సార్లు విద్యుత్ చార్జీలను పెంచిన ఘనత ఈ వైసీపీ ప్రభుత్వానిదని ఎద్దేవా చేశారు. కొవ్వలి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ సహజంగా దొరికే ఇసుకను గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో లారీ ఇసుక పదివేల రూపాయలు ఉంటే ప్రస్తుత జగన్ ప్రభుత్వం లారీ ఇసుకను ఈమూడు సంవత్సరాల కాలంలో 40 వేల రూపాయలు చేసి ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని తద్వారా భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పొన్నాల నాగబాబు, కొప్పాడ రవీంద్రనాథ్, జక్కం కాశీ, గుగ్గిలపు సూర్యనారాయణ, బర్రె మురళి, తిరుమాని శశిదేవి, కొలచన శ్రీ పద్మ, భూపతి సర్వారాయుడు, సందక సురేష్, తమరాపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సన్మార్గ జీవన విధానానికి రంజాన్ మాసం బాటలు వేస్తుంది

**ఖాజా బాబా ఆశ్రమంలో ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు**



విజయవాడ,ఏప్రిల్ 9: ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే రంజాన్ పండగ సన్మార్గ జీవన విధానానికి బాటలు వేస్తుందని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. మహోన్నత రంజాన్ మాసంలో అతి పవిత్రమైన తొలి శుక్రవారం అజిత్ సింగ్ నగర్ వాంబే కాలనీలోని ఆస్థాన ఏ గరీబ్ నవాజ్ ఖాజా బాబా ఆశ్రమంలో ఉపవాస దీక్షలు చేస్తున్న సోదరులకు ఇఫ్తార్ విందు జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మల్లాది విష్ణు విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపక ధర్మకర్త పఠాన్ బాబ్జీ ఉమర్ ఖాన్ ఇస్లాం సాంప్రదాయం ప్రకారం వీరిని సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. వరాల వసంతంగా అభివర్ణించే రంజాన్ మాసం ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. అల్లా ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం ఖాజా బాబా ఆశ్రమం వార్షికోత్సవ వేడుకలలో, అజ్మీర్ షరీఫ్ ఉరుసు మహోత్సవాలలో ప్రాచీన యుద్ధ కళలను ప్రదర్శించిన బృందానికి, వాలంటీర్లుగా సేవలందించిన పలువురికి ఎమ్మెల్యే చేతులమీదుగా సత్కారం చేశారు. పారిశుధ్య కార్మికులకు చీరలు పంచిపెట్టారు. తదనంతరం ఓ మాతృమూర్తి జీవనోపాధి కోసం తోపుడు బండిని ఖాజా బాబా ఆశ్రమం తరపున ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపక ధర్మకర్త పఠాన్ బాబ్జీ ఉమర్ ఖాన్, నాయకులు అలంపూర్ విజయ్, దుర్గారావు, వేపాల కిరణ్, నాని, అఫ్రోజ్, %ం౨%. బాబు, ముస్లిం మత పెద్దలు, సోదరులు పాల్గొన్నారు.

## దళిత కుటుంబాలు హాజరై స్వర్గీయ కె.జీ.సత్యమూర్తి స్మారక సభను జయప్రదం చేయాలి



చీరాల, ఏప్రియల్ 09, ప్రజాపాలన : చీరాల అంబేద్కర్ భవన్ లో పీపుల్స్ వార్ వ్యస్థాపకులు స్వర్గీయ కె.జీ.సత్యమూర్తి అలియాస్ శివసాగర్ పదవ స్మారక సభ సందర్భంగా దళితనేత నీలం నాగేంద్రం గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి ఆయన.కొండపల్లి సీతారామయ్య తో కలిసి అనేక ఉద్యమాలు చేశారు.అనం తరం పీపు ల్స్ వార్ లో నుండి బయటకు వచ్చి దళితుల అభ్యున్నతికి కుటుంబానికి దూరంగా ఉంటూ పోరాటాలు చేశారు.ఈ నేపథ్యంలో ఆయన కుమా రుడు లారీ డ్రైవర్ గా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషిస్తూ ఉన్నతస్థితిలో నిలిపారు.కె.జీ.సత్యమూర్తి విప్లవకారుడే కాక గొప్ప రచయిత.ఆ మహానుభావుని కుటుంబానికి ఎన్టీఆర్ కళాక్షేత్రం ఒంగోలులో ఈనెల17న,పదవ స్మారక సభ నిర్వహిస్తున్నాము.కొంత ఆర్థిక సహాయం అందించడానికి పూనుకున్నాం ఈ సభకు ఆయన అభిమానులు దళిత కుటుంబాలు హాజరై సభను జయప్రదం చేయాలని పిలుపిచ్చారు.కార్యక్రమంలో బలహీనవర్గాలనాయకులు గోశాలఆశీర్వాదం, కమలాకర్,శామ్యూల్, కనపర్తి బజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు, ఏప్రియల్ 9, ప్రజా పాలన : ప్రజలకు న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి, సత్వర న్యాయం అందించేందుకు, లీగల్ సెల్ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. శనివారం తెలుగుదేశం బాపట్ల పార్లమెంట్ లీగల్ సెల్ నూతన కమిటీని ఆయన ప్రకటించారు. బాపట్ల పార్లమెంట్ అధ్యక్ష కార్యదర్శులుగా అద్దంకి నియోజకవర్గానికి చెందిన బాపట్ల పార్లమెంట్ లీగల్ సెల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకోటేశ్వరరావు, అనిల్ కుమార్ బత్తుల రామకోటయ్య (రామకోటేశ్వరరావు), చీరాల కు చెందిన భోగ్యం అనిల్ కుమార్ నియమించినట్లు తెలిపారు. అలాగే పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా రేపల్లె కు చెందిన గురిందపల్లి రామారావు ,వేమూరు కు చెందిన బొంతా ఆంజనేయులు, పర్చూరుకు చెందిన కొటికలపూడి ఉదయ్ భాస్కర్, అధికార ప్రతినిధులుగా అద్దంకికి చెందిన గొట్టిపాటి శ్రీనివాసరావు, రేపల్లె కి చెందిన మేత్రా నాగేంద్రబాబు, వేమూరు కు చెందిన వేల్పుల జయప్రకాష్, సంతనూతలపాడుకు చెందిన కొరిమెళ్ళ వెంకట కృష్ణ చైతన్య, బాపట్లకు చెందిన ఉట్ల రామారావు, చీరాలకు చెందిన ఐనంపూడి పవన్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా అద్దంకికి చెందిన కెఎల్ నాగేశ్వరమ్మ, రేపల్లెకు చెందిన పుట్టగుంట వెంకట సుబ్బారావు, వేమూరు కు చెందిన వివి ఎస్ ఆర్ ప్రసాద్, బాపట్లకు చెందిన బెజ్జం వెంకటేశ్వర్లు, చీరాలకు చెందిన పేర్ని సుధాకర్ రావు, కార్యదర్శులుగా అద్దంకి కి చెందిన మద్దినేని గృహలక్ష్మి ,రేపల్లెకు చెందిన ఉప్పాల శ్రీనివాసరావు, బాపట్లకు చెందిన కంచర్ల అవినాష్, చీరాలకు చెందిన కోటిక ఉదయభాస్కర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా బాపట్లకు చెందిన యల్లావుల నరేష్ బాబులను నియమించినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ం నియోజకవర్గ అధ్యక్షులు గా పర్చూరు నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కొల్లా నరేందర్ , గుంటూరు ఉమా శంకర్ లను నియమించినట్టు తెలిపారు. అద్దంకి నియోజకవర్గ అధ్యక్షుడు గా వడ్లవల్లి వీరనారాయణ, రేపల్లె నియోజకవర్గ అధ్యక్షులుగా యరగళ్ళ ధర్మతేజ, వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడు గా సింగంశెట్టి శివ కామేశ్వరరావు, సంతనూతలపాడు అధ్యక్షుడిగా ఆళ్ళ హరిబాబు, బాపట్ల నియోజకవర్గ అధ్యక్షుడు గవిని శ్రీనివాసరావు, చీరాల నియోజకవర్గ అధ్యక్షుడు పల్లగొర్ల బాలసుబ్రమణ్యం లను నియమించినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. నూతన కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే స్వామి ఇంటిపై వైసీపీ గుండాలు దాడి చేయాలనుకోవడంహేయమైన చర్య



పర్చూరు, ఏప్రియల్ 09, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ దళిత శాసనసభ్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఇంటిపై వైసీపీ గుండాలు దాడి చేయాలనుకోవడం హేయమైన చర్య అని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే స్వామి ఇంటి పైకి వైసీపీ గుండాలు దాడికి వెళ్ళడాన్ని ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలన్నారు. మంత్రి బాలినేని అవినీతిని ప్రశ్నించిన దళిత ఎమ్మెల్యే బాల వీరాంజనేయ స్వామి ఇంటిపై దాడి చేయాలనుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు మాట్లాడే హక్కు ఉందని, ఆ హక్కులను సైతం వైసీపీ ప్రభుత్వం హరిస్తుందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం నియంతృత్వ పోకడల రాజ్యం ఏలుతుందన్నారు. అవినీతి, దాడులు, అరాచకాలు, విధ్వంసం తప్ప వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసింది దేమీ లేదన్నారు. స్వామిపై ఈగ వాలినా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని, ప్రతి కార్యకర్త తిరగబడతారని హెచ్చరించారు. దాడులతో, అబద్ధాలతో నిజాలను అబద్దాలుగా మార్చలేరన్నారు. స్థాయి మరిచి మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. చేతనైతే ఆరోపణలపై చర్చకు వచ్చి నిజాయితీని నిరూపించుకోవాలన్నారు. దాడులతో భయభ్రాంతులకు గురి చేస్తే భయపడేవారెవ్వరూ లేరన్నారు. ప్రతి దాడికి సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.

-- ఎవరిని వదలం... అందరి చిట్టా బయట పెడతాం...

ముఖ్యమంత్రితో సహా అవినీతి మంత్రులందరి అవినీతి చిట్టాలను, వైఫల్యాలను ఖచ్చితంగా ప్రజాక్షేత్రంలో తెలుగుదేశం పార్టీ బయటపెడుతుందని,ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తేలేదని,తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ కొండేపి శాసనసభ్యులు డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పై, వైసీపీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ అసభ్యకర వ్యాఖ్యలను ఎమ్మెల్యే ఏలూరి ఖండించారు.ఎమ్మెల్యే స్వామిపై,శాసన సభ్యునిగా ఉన్న సుధాకర్‌బాబు వ్యాఖ్యలు సరికాదన్నారు. సభ్య సమాజం తలదించు కునేలా దిగజారి మాట్లాడడం దారుణమన్నారు. ప్రజలచేత ఎన్నుకోబడిన ఒక శాసనసభ్యుడిని, అత్యంతదారుణంగా కించపరుస్తూ మాట్లాడ డం దురహంకారానికి నిదర్శనమన్నారు. సాటి దళిత శాసనసభ్యుడని కూడా గౌరవం లేకుండా మాట్లాడడాన్ని జిల్లా ప్రజలుఅసహ్యించుకుంటున్నారన్నారు. అధికార పార్టీ వైఫల్యాలను అవినీతిని బయటపెట్టడం,వాటిని ఎండగట్టడం ప్రతిపక్షం బాధ్యతన్నారు. వాస్తవాలను జీర్ణించు కోలేక నోటికొచ్చినట్లు మాట్లాడటం తగదన్నారు. వాస్తవాలను బహిరంగంగా ఆరోపిస్తే ,సమాధానం చెప్పలేక బూతులు మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. అసభ్య పదజాలంతో, బూతులతో వాస్తవాలు అవాస్తవాలు కావన్నారు. పదవుల కోసం, నేతల మెప్పుకోసం నోటికి వచ్చినట్లు మాట్లాడి పరువు తీసుకోవద్దన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతల అవినీతి సామ్రాజ్యాన్ని ప్రజలు ప్రశ్నిస్తూనే ఉన్నారన్నారు. వైసీపీ అవినీతి పాలనపై ప్రజలు విసిగి వేసారరన్నారు. వైసీపీ నేతలు నిజాలను జీర్ణించుకోలేక, దాడులకు తెగబడుతురన్నారు. వైసీపీ నేతలపై ప్రజలు తిర గబడి, బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు.

## ఇన్నో మైండ్స్‌కు 6 గురు సెయింట్ ఆన్స్ విద్యార్థులు ఎంపిక



చీరాల, ఏప్రియల్ 09, ప్రజాపాలన :చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, 6 గురు విద్యార్థులు ఇన్నో మైండ్స్ కు, ఎంపికైనట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు,కరస్పాండెంట్ యస్.లక్ష్మణరావు తెలియజేశారు.ఇటీవల ఇన్నో మైండ్స్ కంపెని వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపి కలలో కళాశాలలో బి.టెక్ ఆఖరి సం.చదువుతున్న 6 గురు విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొయిద వేణు గోపాలరావు తెలిపారు. సి.యస్.ఇ.విభాగము నుండి ముగ్గురు , ఇ.సి.ఇ విభాగము నుండి ముగ్గురు, ఎంపికయ్యారని తెలిపారు.ఎంపికైన విద్యార్థులకు సం.నకు రు.4,0 లక్షల వేతనము మరియు ఇతర సౌకర్యాలు కలుగ జేస్తారని,కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి నూతలపాటి పూర్ణచంద్ర రావు తెలిపారు.ఇన్నో మైండ్స్ కంపెని వారి క్యాంపస్ ఎంపికలలో ఎంపికైన విద్యార్థులకు సి.యస్, ఇ విభాగాధిపతి డా.పి.హరిణి, ఇ.సి.ఇ విభాగాధిపతి డా.కె. జగదీశ్ బాబు, యం.సిఎ విభాగాధిపతి డా.సి. హరికిషన్,వివిధ విభాగాధిపతులు, మరియు అధ్యాపకులు, అధ్యాపకేత ర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# 15 రోజుల్లో 10 రూపాయిలు పెంపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9, :దేశవ్యాప్తంగా పెట్రోల్ ధరలు యథాతథంగా కొనసాగుతున్నాయి. రెండు రోజులుగా దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. ఇది కొంచెం వాహనదారులకు ఊరట ఇచ్చే అంశమే. అయినా గత 16 రోజుల్లో లీటర్ పెట్రోల్ ధర రూ.10 పెరిగింది. దీంతో వాహనదారులపై పెనుభారం పడింది. ఏపీ, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో లీటర్ పెట్రోల్ ధర ఇప్పటికే రూ.120 దాటింది. మరోవైపు డీజిల్ ధర రూ.107కి చేరింది.దేశంలోని వివిధ నగరాల్లో పెట్రోల్, డీజిల్ ధరలను గమనిస్తే.. తెలంగాణలోని హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల ధర రూ. 119.49 ఉండగా.. లీటర్ డీజిల్ ధర రూ. 105.49గా కొనసాగుతోంది. ఏపీలోని గుంటూరులో లీటర్ పెట్రోల్ ధర రూ. 121.44గా ఉంది. లీటర్ డీజిల్ ధరను రూ. 107.04 చొప్పున విక్రయిస్తున్నారు. అటు దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం లీటర్ పెట్రోల్ ధర రూ. 105.41, డీజిల్ రేటు ప్రస్తుతం రూ. 96.67గా ఉంది. మరోవైపు దేశ ఆర్థిక రాజధాని ముంబైలో పెట్రోల్ ను రూ. 120.51కి విక్రయిస్తుండగా.. లీటర్ డీజిల్ ధర రూ. 104 వద్ద ఉంది. చెన్నైలో ప్రస్తుతం లీటర్ పెట్రోల్ ధర రూ. 110.95గా ఉండగా.. లీటర్ డీజిల్ ధర రూ. 101.04 వద్దకు చేరుకుంది. కోల్‌కతాలో లీటర్ పెట్రోల్ ధర రూ.115.12గా ఉండగా.. డీజిల్ ధర రూ. 99.83 వద్ద స్థిరంగా కొనసాగుతోంది.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు ఫూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, | Rs 1,000/- |
| 2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, | Rs 1,000/- |
| 3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ | Rs 1,000/- |
| 4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ | Rs 2,000/- |
| 5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి | Rs 50,000/- |
| 6. గూడూరు సీతామహాలక్ష్మీ , PARS ఏపీ స్టేట్ ఇంచార్జ్ &CWC మెంబర్ అఖిల భారత అవయవ శరీర దాతల సంఘం వ్యవస్థపకురాలు, SPECT చైర్మన్. | Rs 1,00,000/- |
| 7.మండపాటి పరమానందకుమార్, అంబేద్కర్‌సేవ సమాజం. | Rs 2,000/- |
| 8.బండి ప్రేమ కుమారి, బాపట్ల | Rs 1,000/- |
| 9.నాగేంద్ర నాయక్, PARS కడప,రాజంపేట ఇంజనీర్స్ విభాగం సెక్రటరీ | Rs 1,000/- |
| 10.నీలం విద్యాసాగర్, సెక్రెటరీ & కారెస్పాండెంట్ ఎస్టీ మార్క్స్ లూథరన్ జూనియర్ కాలేజ్ చిరాల | Rs 1,000/- |
| 11.కాగిత సుందర దాస్ టీచర్ స్నేహ క్లబ్ ప్రెసిడెంట్ | Rs 1,000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 10, ఏప్రిల్ 2022

# దళిత మేధో క్రాంతి దర్శనం

దళితుల జీవన ప్రస్థానాన్ని సమగ్రంగా వివరించేందుకు పూనుకున్న గ్రంథం 'ది దళిత్ ట్రూత్'. ప్రతి రంగంలో దళితులకు జరుగుతున్న అన్యాయాలను వాస్తవాధారాలతో ఎలుగెత్తి చాటడమే కాకుండా భారత రాజ్యాంగ లక్ష్యాల వెలుగులో వారి విముక్తికి కచ్చితమైన ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలను నిర్దేశించింది ఈ పుస్తకం. మాజీ ఐఎఎస్ అధికారి, బహుజన మేధావి, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు కొప్పుల రాజు సంపాదకత్వం వహించిన ఈ పుస్తకాన్ని మహాకవులు గుర్రం జాషువా, బోయి భీమన్నలకు అంకితమిచ్చారు.'సత్యాన్ని సత్యంగాను, అసత్యాన్ని అసత్యంగాను తెలుసుకోవాలి' %--% బుద్ధుడు'సమృద్ధ భారత్ ఫౌండేషన్' సంస్థ, 'పెంగ్విన్ రేండమ్ హౌస్ ఇండియా' పుస్తక ప్రచురణ సంస్థ సంయుక్తంగా ఇటీవల 'రీ థింకింగ్ ఇండియా' పేరుతో దేశంలో నేడు కీలకమైన అంశాలపై పుస్తకాలను ఇంగ్లీషులో సిరీస్‌గా ప్రచురిస్తున్నారు. ఈ సిరీస్‌లో భాగంగా ఎనిమిదవదిగా 'ది దళిత్ ట్రూత్' సంకలనం వచ్చింది. డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ ఏడాది ప్రపంచం ముందుకు వస్తున్న 'ది దళిత్ ట్రూత్' సంకలనం దళితుల జీవన ప్రస్థానాన్ని సమగ్రంగా వివరించేందుకు పూనుకున్నది. ప్రతి రంగంలో జరుగుతున్న అన్యాయాలను వాస్తావాధారాలతో ఎలుగెత్తి చాటడమేకాదు భారత రాజ్యాంగ లక్ష్యాల వెలుగులో దళితుల విముక్తికి కచ్చితమైన ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలను నిర్దేశిస్తున్నది. 'ది దళిత్ ట్రూత్' సంకలనానికి మాజీ ఐఎఎస్ అధికారి, బహుజన మేధావి, కాంగ్రెస్ పార్టీ జాతీయనాయకుడు కొప్పుల రాజు సంపాదకత్వం వహించారు. తెలుగు సమాజంతో పాటు దేశం గర్వించదగిన ప్రపంచస్థాయి మానవీయ కవులు, పద్మభూషణులు గుఱ్ఱం జాషువా, బోయి భీమన్నలకు ఈ ఇంగ్లీషు సంకలనాన్ని అంకితమిచ్చారు. ఈ సంకలనాన్ని వివరిస్తూ కె.రాజు రాసిన పరిచయ వ్యాసం భావోద్వేగంతో ప్రవాహంలా కొనసాగుతూ దళితులకు సంబంధించిన అనేక చారిత్రక సత్యాలను ఆవిష్కరించింది.అనేక రంగాల్లో నిష్ణాతులయి గుర్తింపు పొందిన 13 మంది ప్రముఖ దళిత మేధావుల రచనలు ఈ సంకలనంలో ఉన్నాయి. ఒక్కొక్క వ్యాసం ఒక పరిశోధనా గ్రంథమని చెప్పక తప్పదు. దీనిలోని వ్యాసాల సారాన్ని, లేవనెత్తిన ప్రశ్నలను సంక్షిప్తంగా పరిచయం చేసే ప్రయత్నం చేస్తాను.ప్రముఖ ఆర్థికవేత్త ప్రొ. సుఖదేవ్ థొరాట్ 'ది దళిత్ ఐడియా ఆఫ్ నేషన్. ఇన్‌స్పైర్డ్ బ్కె అంబేద్కర్ ' అనే సిద్ధాంత వ్యాసం ఈ సంకలనంలో మొదటిది. దేశంలో ఒకవైపు పెట్టుబడిదారీ, మరోవైపు మెజారిటీ హిందూత్వ రాజకీయ విధానాలు (మనువు అండ్ మార్కెట్) ప్రజల మధ్య ఆర్థిక అంతరాలను, సామాజిక, మత విద్వేషాలను పెంచుతూ రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను ఏవిధంగా విధ్వంసం చేస్తున్నదీ థొరాట్ విశ్లేషించారు. 'దేశం, జాతీయత' అనే భావనలపై డా.అంబేద్కర్ ఇచ్చిన విస్తృత అర్థం ఏమిటి? ప్రస్తుతం ఇవి రాజకీయ అజెండాలో భాగమై ఎలాంటి పరిమిత అర్థంలో భావోద్వేగాలు కలిగిస్తున్నాయి? అనే అంశాన్ని లోతుగా వివరిస్తూ బుద్ధుడి బోధనల్లోని సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వంలతో పాటు 'సామాజిక ప్రజాస్వామ్య భావన' భారతీయ సమాజానికి నేటికీ ఎంత ప్రాసస్థ్యం కలిగివున్నదో వివరించారు. డా. అంబేద్కర్ ప్రతిపాదించిన 'స్టేట్ సోషలిజం' విధానాన్ని ఆమోదించకపోవడం వల్ల నేడు అమలవుతున్న నూతన ఆర్థిక, ప్రైవేటీకరణ విధానాలతో ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు పెరిగి దేశం వర్గవైరుధ్యాల నిలయంగా మారుతుందని చెపుతూ ఇప్పటికైనా ఆర్థిక రంగంలో అంబేద్కర్ ప్రతిపాదించిన ప్రత్యామ్నాయాలను దేశం ఆలోచించాల్సిందేనని స్పష్టం చేశారు.ఐఎఎస్ అధికారి రాజశేఖర్ ఉండ్రు రాసిన 'అంబేద్కర్స్ రిప్రజెంటేషనల్ పాలిటిక్స్ 'ఎక్స్‌పాండింగ్ పోజబులిటీస్' అనే వ్యాసంలో భారతదేశంలో బ్రిటిష్ కాలం సుమారు వందేళ్ళ క్రితం నుంచీ దళితులకు, ఆదివాసులకు, వెనకబడిన కులాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ప్రాతినిధ్యం కోసం ఏవిధంగా ప్రయత్నాలు జరిగాయి? డా. అంబేద్కర్ నేతృత్వంలో ఎన్నేళ్ళపాటు, ఏయే సందర్భాల్లో దళితుల ప్రాతినిధ్యం కోసం సుదీర్ఘ పోరాటం జరిగిందీ, ఎలాంటి అడ్డంకులను ఎదుర్కొన్నదీ ఒక క్రమంలో వివరించారు. రాజ్యాంగ రచనా కమిటీలో కూడా దళితులు, ఆదివాసులు, మహిళలు, బలహీనవర్గాల హక్కులు, ప్రాతినిధ్యం కోసం డా. అంబేద్కర్ ఎలా ఒంటరి పోరాటం చేయాల్సి వచ్చిందో ఆధారాలతో వివరిస్తూ నేడు స్థానిక సంస్థల్లో సైతం బలహీనవర్గాలకు రాజకీయ రిజర్వేషన్లు ప్రాతినిధ్య పోరాటాల ఫలితంగానే వచ్చాయని చెప్పారు.పాత్రికేయుడు, ఆర్‌ఎస్‌ఎస్ పూర్వ కార్యకర్త భన్వర్ మేఘవంశీ రాసిన 'సాఫ్రనైజింగ్ ది దళిత్స్' వ్యాసంలో ఆర్‌ఎస్‌ఎస్ సంస్థ ప్రతిపాదిస్తున్న హిందూ రాష్ట్ర సిద్ధాంతం వెనకవున్న మూల ఉద్దేశ్యాలు, దాని నాయకుల రచనలు, ఆలోచనలు ఏవిధంగా బాహాటంగా మనుధర్మాన్ని బలపరుస్తున్నదీ, భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తున్నదీ, దోపిడీ కులవ్యవస్థను సమర్థిస్తున్నదీ, రిజర్వేషన్ల తొలగింపునకు ఏవిధంగా పోరాడిందీ లాంటి అనేక వాస్తవాలను ఆధారాలతో వివరించారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో తన అధికార రాజకీయ విస్తరణ కోసం, దళితులను తనవైపు తిప్పుకునేందుకు డా. అంబేద్కర్‌కు ఆర్‌ఎస్‌ఎస్‌తో స్నేహసంబంధాలు ఉన్నట్లు ఎలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నదో వివరించారు. దళిత ఉపకులాల మధ్య వైరుధ్యాలను ఆసరా చేసుకుని వారు ఆరాధించే దేవుళ్ళ ప్రతిమలను, జాతరలను వాడుకుంటూ ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా హిందూ రాష్ట్ర భావనలో దళితులను భాగస్వాములను చేసేందుకు ఆర్‌ఎస్‌ఎస్ అనుసరిస్తున్న ఎత్తుగడలను ఈ వ్యాసం విశదం చేస్తుంది. ప్రగతిశీలశక్తులు, సెక్యులర్, ప్రజాస్వామ్యశక్తులు, మధ్యస్థ విధానాలను అనుసరించే కాంగ్రెస్ లాంటి సంస్థలు హిందూ రాష్ట్ర భావనను తిప్పికొట్టడంలో ఏవిధంగా విఫలం చెందుతున్నాయో వివరిస్తూ నేటి బలహీనవర్గాల్లో కొత్త చైతన్యాన్ని అధ్యయనం చేసి వారికోసం కొత్తగా ఏవిధంగా పనిచేయాలో ప్రతిపాదిస్తుందీ వ్యాసం.ఐపిఎస్ మాజీ అధికారి, ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ రాసిన 'ఎడ్యుకేషన్ ఇన్ దళిత్ లిబరేషన్' అనే వ్యాసంలో తెలంగాణలోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో దళిత విద్యార్థుల్లో తీసుకువచ్చిన గొప్ప ఆత్మవిశ్వాస మార్పును వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం ఏర్పాటుచేస్తే వచ్చిన విజయాలను వివరించి చెప్పారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రియాంక ఖర్గే, నీరజ్ షెట్యే ఉమ్మడిగా రాసిన 'అనిహిలేటింగ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ క్యాస్టిజం' వ్యాసంలో ప్రైవేటీకరణ పరిణామాలు దళితుల అవకాశాలను ఏవిధంగా దెబ్బతీశాయో ఆధారాలతో సాధికారికంగా చెప్తూ, కర్ణాటకలో దళితుల అభివృద్ధికి తెచ్చిన కొన్ని కొత్త విధానాలను వివరించారు. ఐఎఎస్ అధికారి బుడితి రాజశేఖర్ రాసిన 'రీ డిజైనింగ్ ద దళిత్ డవలప్‌మెంట్ పారాడిమ్' వ్యాసంలో ఇప్పటివరకూ అమలు అయిన దళిత పథకాలు, స్కీములు, సంక్షేమ కార్యక్రమాలు ఏవిధంగా విఫలం అయ్యాయో సోదాహరణంగా వివరించారు. భవిష్యత్తులో దళితుల అబివృద్ధికి చేపట్టాల్సిన అభివృద్ధి కార్యాచరణలకు కొత్త ప్రతిపాదనలను చేశారు.

# అకారణ ద్వేషం, అసంబద్ధ ఉన్మాదం




'అల్ప సంఖ్యాక వర్గ మానసిక వ్యత్యస్తతతో ఆందోళన చెందుతున్న అధిక సంఖ్యాక వర్గం' (ఏ మెజారిటీ విత్ ఏ మైనారిటీ కాంప్లెక్స్) ఇది, శ్రీలంకలో సింహాళీయుల గురించిన అభివర్ణన. 1980 దశకంలో ఆ ద్వీప దేశాన్ని అల్లకల్లోల పరిచిన జాతుల ఘర్షణ గురించి రాస్తూ మానవ శాస్త్రవేత్త ఎస్ జె తంబయ్య (శ్రీలంక పౌరుడు) ఆ దేశంలోని అధిక సంఖ్యాక వర్గమైన సింహాళీయులపై ఆ వాఖ్య చేశారు. శ్రీలంక జనాభాలో సింహాళీయులు 70 శాతానికి పైగా ఉన్నారు. దేశ రాజకీయాలపై నియంత్రణ, అధికార యంత్రాంగం, సైనిక దళాలలో ప్రాబల్యం సింహాళీయుల సొంతం. బౌద్ధం వారి మతం. అదే ఆ దేశ అధికార మతం. వారి మాతృభాష సింహాళానికే అధికారికంగా ఇతర భాషల కంటే అగ్ర ప్రాధాన్యముంది. ఇంత ఆధిక్యత ఉన్నప్పటికీ తాము అనేక విధాలుగా పీడితులమనే భావన సింహాళీయులలో చాలా ప్రగాఢంగా ఉంది. అల్పసంఖ్యాక వర్గమైన తమిళులు తమ కంటే విద్యాధికులనే భావన ఒకటి సింహాళీయులను అమితంగా కలవరపెడుతుండేది. బ్రిటిష్ వలస పాలనలో ఉన్నప్పుడు తమిళులకే అగ్ర ప్రాధాన్యం లభించిందనేది సింహాళీయుల ఫిర్యాదు. అందునా, శ్రీలంక కంటే అన్ని విధాల సర్వశక్తిమంతమైన పొరుగు దేశం భారత్ మద్దతు తమిళులకు ఉంది. తమిళులను అన్ని విధాలా అదుపుచేయకపోతే తమ ఏకైక మాతృభూమి అయిన శ్రీలంకలో తమను అన్ని రంగాలలో తమిళులు మించిపోతారనేది సింహాళీయుల భయం. ఉడుపి పట్టణంలో కొంతమంది పౌరులు, పెజావర్ మఠం స్వామితో సమావేశమయ్యారు ఒక దినపత్రికలో ఈ సమావేశానికి సంబంధించిన వార్తను చదివినప్పుడు సింహాళీయుల గురించి తంబయ్య సూత్రీకరణ నాకు జ్ఞప్తికి వచ్చింది. ఉడిపి పట్టణం, జిల్లా రెండూ ఇటీవల కర్ణాటకలో కఠోర హిందూత్వకు ప్రయోగశాలగా ప్రభవించాయి. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే ప్రోద్బలంతో ఉడుపి లోని ఒక కళాశాల యాజమాన్యం హిజాబ్‌ను ధరించడంపై ఆంక్షలు విధించింది. ఈ నిర్ణయం వివాదాస్పదమై, మత సామరస్యానికి భంగకరంగా పరిణమించింది. ఉడుపి లోని సుప్రసిద్ధ కృష్ణ కోవెలను సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎనిమిది మతపరమైన సంస్థలలో పెజావర్ మఠం కూడా ఒకటి. హిజాబ్‌పై నిషేధాన్ని అమలుపరచడం ముస్లిం బాలికలకు విద్యాహక్కును నిరాకరించడమేనని చెప్పక తప్పదు. ఏమైనా హిజాబ్‌పై ఆంక్షల అనంతరం, హిందూ ఆలయాలు, పర్వదినాలతో ముడివడివున్న సంతలలో ముస్లిం దుకాణదారులు పాల్గొనడాన్ని నిషేధింప చేయడంలో కూడా హిందూత్వవాదులు సఫలమయ్యారు. ఇదొక దిగ్భ్రాంతికరమైన విషయం. అనూహ్య పరిణామమిది. ఈ నిషేధాన్ని ఎత్తివేయించడంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచిగానీ, న్యాయస్థానాల నుంచి గానీ సహకారం లభించదని గ్రహించిన పౌర సమాజ బృందం ఒకటి పెజావర్ మఠం అధిపతిని కలుసుకుని ముస్లిం వ్యాపారులపై నిషేధానికి వ్యతిరేకంగా జోక్యం చేసుకోవాలని, తద్వారా మత సామరస్యానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేసింది. 'హిందూ సమాజం గతంలో చాలా కష్టాలు అనుభవించిందని' పెజావర్ మఠం స్వామి వారికి చెప్పారు. ఆయన ఇంకా ఇలా అన్నారు: 'ఒక వర్గం లేదా బృందం నిరంతరాయంగా అన్యాయానికి గురవుతున్నప్పుడు దాని నిరాశా నిస్పృహలు ఆగ్రహావేశాలు బహిరంగంగా వ్యక్తమవుతాయి. హిందూ సమాజం తనకు జరుగుతున్న అన్యాయాలతో విసిగిపోయింది'. చరిత్ర ప్రస్తావనతో స్వామి తన వ్యాఖ్యలను ప్రారంభించడం గమనార్హం. ఆయన పేర్కొన్న గతం మధ్యయుగాలలో ముస్లింల పాలనకు ప్రస్తావన అని నేను భావిస్తున్నాను.హిందూత్వవాదుల ఉపన్యాసాలు, కథనాలలో అటువంటి ప్రస్తావనలు సర్వసాధారణమని మరి చెప్పనవసరం లేదు. ఇటీవల ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల సందర్భంగా ప్రధానమంత్రి, కేంద్ర హోం మంత్రి, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగాలలో తరచు ఇటువంటి ప్రస్తావనలు చోటు చేసుకున్నాయి. 2022 సంవత్సరంలో లక్నో లేదా ఉడుపిలో నివశిస్తున్న శ్రామికవర్గ ముస్లింలకు మధ్యయుగాల ముస్లిం రాజులతో ఎటువంటి సంబంధమూ లేదు. అయినా ఒకే మతానికి చెందిన వారయినందున నేటి శ్రామికవర్గ ముస్లింలను బెదిరిస్తున్నారు, అవమానిస్తున్నారు! శతాబ్దాల క్రితం మొగల్ చక్రవర్తులు లేదా టిప్పు సుల్తాన్ చేసిన లేదా చేయనటువంటి పనులకు నేటి ముస్లింలు అపరాధభావానికి లోనయ్యే విధంగా చేయడమనేది ఒక ప్రమాదకరమైన విషయం. 'హిందువులు నిరంతరాయంగా అన్యాయాలను ఎదుర్కొంటున్నారని' పెజావర్ మఠం స్వామి వ్యాఖ్యానించడం కూడా గమనార్హం. ఎవరి నుంచి, ఎలా వారు అన్యాయాలను ఎదుర్కొంటున్నారు? దేశ జనాభా పరంగా చూస్తే శ్రీలంకలో సింహాళీయుల కంటే భారత్‌లో హిందువులే అన్ని విధాల ప్రాబల్యం వహిస్తున్నారు. రాజకీయ ప్రక్రియలు, న్యాయపాలన మొదలైన అంశాలలో హిందువుల ఆధిపత్యం సంపూర్ణమైనది. కర్ణాటకలో ముస్లింలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా బలహీనులు. చట్టసభలలో వారి ప్రాతినిధ్యం వారి జనాభా సంఖ్యకు అనుగుణంగా లేదు. అలాగే సివిల్ సర్వీస్‌లు, పోలీస్ దళాలు, న్యాయవ్యవస్థ, వివిధ వృత్తులలో ముస్లింలకు సరైన ప్రాతినిధ్యం లేదు. వారి ఆర్థిక స్థితిగతులు అస్థిరమైనవి. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే హిందువుల ఆధిక్యతకు నిబద్ధమైన రాజకీయ పార్టీయే ఇటు కర్ణాటకలోనూ, కేంద్రంలోనూ అధికారంలో ఉంది. అయినప్పటికీ ఎడతెగని వివక్షకు, అన్యాయానికి హిందువులు బాధితులు అని పెజావర్ మఠం స్వామి అన్నారు. ఒక గౌరవప్రద మత సంస్థ అధిపతి ఇలా మాట్లాడుతున్నారంటే మనం 'అల్ప సంఖ్యాక వర్గ మానసిక వ్యత్యస్తతతో ఆందోళన చెందుతున్న అధిక సంఖ్యాక వర్గం' సమక్షంలో ఉన్నామని అర్థమవుతోంది. ఎలా ఆలోచిస్తున్నారు అనే దాన్ని బట్టి హిందూత్వ ప్రభావంలో హిందువులు అల్ప సంఖ్యాక వర్గ మానసిక వ్యత్యస్తతతో ఆందోళన చెందుతున్న అధిక సంఖ్యాక వర్గంలా రూపొందుతున్నామని అర్థమవుతోంది. అయితే ఎలా వ్యవహరిస్తున్నామనే దాన్ని బట్టి హిందూత్వ ప్రభావంలో హిందువులు అధిక సంఖ్యాక వర్గ ఆధిపత్య భావనతో అధిక సంఖ్యాక వర్గంలా పరిణమించే ప్రమాదముందని స్పష్టమవుతోంది. హిజాబ్, హలాల్ మాంసం, అజాన్‌లపై నిషేధం ఈ ఆధిపత్య ధోరణులకు తాజా నిదర్శనాలు. భారతీయ ముస్లింలను అవమానాలకు లోను చేయడం ఇంకా పలురూపాలలో జరుగుతోంది.

భారతీయ ముస్లింలపై హిందూత్వ దాడి రెండు విభిన్న, పరస్పర సంబంధమున్న రీతులలో జరుగుతోంది. మొదటిది రాజకీయ సంబంధితమైనది. దళితులు, ఓబీసీలను గణనీయమైన సంఖ్యలో హిందూత్వ శిబిరంలో చేర్చుకుని వారికి ముస్లింలపై సాంస్కృతిక, సామాజిక ఆధిక్యతాభావన కల్పించడం ద్వారా 'హిందూ' ఓటు బ్యాంకును సృష్టించుకోవడం. హిందూత్వవాదులు ఈ ప్రయత్నంలో చాలవరకు సఫలమయ్యారు. మైనారిటీ వర్గాలపై హిందూత్వవాదులు చేస్తున్న రెండో దాడి భావజాల సంబంధితమైనది. హిందువులు మాత్రమే భారతదేశ నిజమైన, నమ్మదగ్గ పౌరులని, భారతీయ ముస్లింలు (అలాగే కొంతమేరకు భారతీయ క్రైస్తవులూ) వాస్తవిక, విశ్వసనీయమైన పౌరులు కాదని ఈ సైద్ధాంతిక దాడి స్పష్టం చేస్తుంది. ముస్లింల పుణ్యభూమి (పవిత్ర ఆరాధనాస్థలం) వారి మాతృభూమి (హోమ్ ల్యాండ్)కి వెలుపల ఉందని సావర్కార్ సూత్రీకరించారు. ఈ కారణంగా ముస్లింలు ఈ దేశ ప్రామాణిక పౌరులు కాదనేది ఆయన భావం. ఈ భావాన్ని హిందూత్వవాదులు ఔదలదాలుస్తున్నారు. ఈ పుణ్యభూమికి నిజమైన యజమానులం తాము మాత్రమే అన్న విశ్వాసం హిందూత్వవాదులలో భారతీయ ముస్లింల పట్ల వ్యతిరేకతను పెంపొందిస్తోంది. తోటి పౌరులైన ముస్లింలను అనేక విధాలుగా రెచ్చగొడుతున్నారు. వారి వస్త్రధారణను, ఆహార పద్ధతులను, ఆచారాలను అవమానిస్తున్నారు. అంతేకాదు, ముస్లింల జీవనోపాధులను ధ్వంసం చేయడానికి తెగబడుతున్నారు. కన్నడిగులు అమితంగా గౌరవించే రచయిత దేవనూర్ మహదేవ ఇటీవల మైసూరులో హిందూత్వశక్తులను బహిరంగంగా ధిక్కరించారు. హిందూత్వ సంస్థల ఆంక్షలను ఉల్లంఘించి హలాల్ మాంసాన్ని ఆయన కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ఆసక్తికరమైన వ్యాఖ్య చేశారు. అది: 'మితవాద పక్షాల శక్తి పానీయం (ఎనర్జీ డ్రింక్) ద్వేషం'. ఇది ఒక ప్రతిభావంతమైన సంగ్రహ వర్ణన. మరొక వాస్తవంతో దీన్ని నేను మరింత నిశితం చేయదలుచుకున్నాను. ఈ శక్తి పానీయంలోని ద్వేషం తీవ్ర భయంతో మిశ్రితమై ఉందని నేను అంటున్నాను. ఇది నిజం కాదూ? హిందూత్వ ప్రభావంలో హిందువులు అమితంగా భీతావహులు అవుతున్నారు, అభద్రతకు లోనవుతున్నారు. తోటి ముస్లిం పౌరుల పట్ల నిర్హేతుక విద్వేషాన్ని చూపుతున్నారు. ఈ విద్వేష భావజాలాన్ని ఆచరిస్తున్న కొద్దీ భారతీయ ముస్లింలకు తీవ్ర అపకారం వాటిల్లుతుంది. (ఇప్పటికే ఈ వైపరీత్యం జరగడం లేదూ?) ఇది స్వల్పకాలిక పర్యవసానం.అయితే దీర్ఘకాలంలో అది హిందువులనూ వెన్నాడి వారికీ సమంగా హాని చేస్తుంది. శ్రీలంకలో తమిళులపై సింహాళీయుల అపనిందలు, పాకిస్థాన్‌లో హిందువులు, క్రైస్తవులు, అహ్మదియ్యాలు, షియాలను సున్నీలు అనేక విధాలుగా వేధించడం, మియన్మార్‌లో రొహింగ్యాల పట్ల బౌద్ధుల అమానుషత్వం కరడుగట్టిన విద్వేష భావజాలం సృష్టించే బీభత్సాల గురించిన హెచ్చరికలుగా పరిగణించాలి. మతపరమైన అధికసంఖ్యాక వాద భావజాలానికి బందీలు కాకుండా ఉన్నట్టయితే శ్రీలంక, పాకిస్థాన్, మియన్మార్‌లు నేడు అన్ని విధాలా చాలా మెరుగ్గా ఉండేవి. శాంతి శీల, సంపద్వంతమైన సమాజాలను నిర్మించి, అభివృద్ధిపరిచేందుకు అకారణ ద్వేషం, అసంబద్ధ ఉన్మాదాలు యోగ్యమైన సాధనాలు కానేకావు.

# వ్యవసాయరంగంలో నిశ్శబ్ద విప్లవం

వ్యవసాయరంగ ప్రగతి, అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్ర స్థానానికి చేరింది. 29 రాష్ట్రా లలో మొదటి స్థానంలో నిలి చింది. ఈ సంగతిని స్వయంగా కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల కొక సారి ప్రకటించే గుడ్ గవర్నెన్స్ సూచీ తెలియజేసింది. అందుకు అనుగుణంగానే, వ్యవసాయ రంగంలో ముందంజలో ఉన్నందుకుగాను ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రతిష్టాత్మకమైన "స్కోచ్ గవర్నెన్స్" అవార్డు లభించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎటువంటి హడావుడి, ఆర్భాటం, ప్రచారం లేకుండా నిశ్శబ్దంగా పనిచేసుకుంటూ సాధించిన ఓ అద్భుత విజయం ఇది. వ్యవసాయం గిట్టుబాటు వృత్తి కాదనీ, వ్యవ సాయం దండగనీ తనకంటే ముందు రాష్ట్రాన్ని 5 ఏళ్లపాటు పరిపాలించిన చంద్రబాబు నాయుడు రైతుల మైండ్‌సెట్‌ను మార్చడానికి ప్రయత్నించిన ఫలితంగా వ్యవసాయ రంగంలో స్తబ్దత నెలకొంది. అటువంటి నేపథ్యంలో... 2019 మేలో అధికార పగ్గాలు చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముందు చూపుతో, స్పష్టమైన విధానాలతో, రైతాంగ సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో అమలు చేసిన పథకాలు నేడు సత్ఫలి తాలు అందించాయి. అయితే, వాస్తవాలు చూడలేకపోతున్న ప్రతిపక్ష తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్‌లో వ్యవసాయమే కనుమరుగై పోయింద.ని ప్రచారం చేస్తున్నారు. వాస్తవాలకు మసిపూసి మారేడు కాయ చేయడం ఆయనకు కొత్తకాదు. నిజానికి, వ్యవ సాయరంగం గురించి మాట్లాడేందుకు చంద్రబాబుకు నైతిక హక్కు లేదు. మొత్తం 14 సంవత్సరాలపాటు సీఎంగా ఉన్న చంద్రబాబు వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశారన్నది జగద్విదితం. చంద్రబాబు పాలనంటే రైతు లకు కంటిమీద కునుకు కరువవుతుంది. వ్యవ సాయ రంగాన్ని వ్యూహాత్మకంగా దెబ్బతీసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు. ఆయన పాలనలో వ్యవసాయ రంగంలో తీసుకున్న రైతాంగ వ్యతిరేక చర్యలే ఇందుకు నిదర్శనం. కరువు కారణంగా విద్యుత్ బిల్లులు చెల్లించలేని రైతాంగంపై కేసులు బనాయించడం, రైతుల చేతులకు బేడీలు వేయడం, వ్యవసాయ రంగంలో ఉచిత విద్యుత్ ఇస్తే.. కరెంట్ తీగల మీద బట్టలు ఆరేసుకోవాల్సి వస్తుందని అడ్డగోలుగా వాదించడం, భారీగా పెంచిన విద్యుత్ చార్జీల్ని తగ్గించాలని ఉద్యమించిన వారిపై పోలీసులతో కాల్పులు జరిపించి, గుర్రాలతో తొక్కించి నాలుగు నిండు ప్రాణాల్ని పొట్టన పెట్టుకోవడం, వ్యవసాయ రంగం నుండి సేవల రంగానికి మరలాలంటూ రైతాంగానికి ఉచిత సలహాలివ్వడం, రాజధాని పేరుతో అమరావతి ప్రాంతంలో ఏడాదికి 34 పంటలు పండే బంగారం లాంటి భూముల్ని 32,000 ఎకరాలు తీసుకొని... వాటిని సాగుకు పనికి రాకుండా నాశనం చేయడం... ఇలా ఎన్నో రైతు వ్యతిరేక, వ్యవసాయ వ్యతిరేక చర్యలకు చంద్ర బాబు ఒడిగట్టారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రం చంద్రబాబు నాయుడికి రైతుల మీద ఎక్కడలేని ప్రేమ పుట్టు కొస్తుంది. రైతాంగాన్ని రెచ్చగొట్టాలని అవకాశాల కోసం ఎదురు చూస్తుంటారు. ఆ కోవలోనే ఇపుడు కూడా రాష్ట్రంలో అసలు వ్యవసాయరంగమే అదృశ్యం అయిందంటూ విపరీత అర్థాలతో అభూతకల్పనలు మాట్లాడు తున్నారు. ఇంతకంటే హాస్యాస్పదం ఏముంటుంది?2019 మేలో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయ రంగంలో చేపట్టిన చర్యలు వ్యవసాయ రంగ అభివృద్ధిని పరుగులు పెట్టించింది.

## వైయస్సార్ జగన్ అన్న కాలనీ సందర్శించిన జడ్పీటీసీ ఎలిజిబెత్ రాణి



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్09:గన్నవరం మండలం గొల్లనపల్లి వైఎస్ఆర్ జగనన్న కాలనీ సందర్శించిన గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి గ్రామ సర్పంచ్ గణపవరపు శాంతి ఎంపీటీసీ మొరం నాగరాణి గ్రామ వైఎస్ఆర్ గ్రామ కన్వీనర్ గణపవరపు వెంకయ్య తదితరులున్నారు జెడ్పీటీసీ ఎలిజబెత్ రాణి ఆ కాలనీ వాసులను ఉద్దేశించి మన గ్రామంలోని మొదటిగా గృహ ప్రవేశం చేసిన గడ్డం నాగ దుర్గ మల్లీశ్వరి గారిని ప్రత్యేకంగా అభినందించారు. మిగిలినవారు కూడా త్వరగా కట్టుకోవాలని లబ్ధిదారులను కోరారు.మీకు ప్రభుత్వం నుండి రావలసిన సహాయం వెంటేనే వచ్చే విధంగా మేము సహకరిస్తామని వారికి బరోసా ఇవ్వటం జరిగింది.

### పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నూతన కమిటీ లు







గుంటూరు .ఏప్రిల్ 9(ప్రజాపాలన ప్రతినిధి): పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అమరావతి మండల కమిటీ అధ్యక్షులు గా పల్లా సాంబశివరావు, కార్యదర్శిగా బెజ్జం పుష్పాంజలి, అమరావతి మండల జాయింట్ సెక్రటరీగా యెహొాషువ నియమిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి పిల్లి రాజు తెలిపారు. శనివారం నూతనంగా ఏర్పాటు చేసి కమిటీ సభ్యులకు రాజు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

## శ్రీగోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో పేదలకు అన్న వితరణ



విజయవాడ:పేదలకు పరోపకారం చేసే అన్నదాతల సేవలు చిరస్మరణీయమని, దాతల సహకారం నిరుపమానమని శ్రీగోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీబాబు కొనియాడారు. ఈ మేరకు శనివారం రైల్వే స్టేషన్, జింఖానా గ్రౌండ్, బి.ఆర్.టి.సి రోడ్డు, వాంబే కాలనీ లోని మాతృదేవో వృద్ధుల ఆశ్రమంలో కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతులమీదుగా అన్నవితరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో, దాతల సహకారంతో గత సంవత్సరం కాలంగా కొన్ని వేలమందికి పైగా పేదలకు, బాలలకు, వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.దాత సోమల కార్తిక్ చంద్ర సహకారంతో 116 మందికి పైగా పేదలకు అన్నవితరణ కార్యక్రమం చేశామని, పేదలకు పరోపకారం చేసే దాతలు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పరిశే శ్రీనివాసరావు,పబత్తి కృష్ణ, గద్దల ధనలక్ష్మి, ఏనుగుల వెంకట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంచుల వారి పాలెం జనసేన గ్రామ పార్టీ అధ్యక్షునిగా వెంకట కృష్ణ



రాజు పాలెం ప్రజాపాలన : మండలంలోని అంచులవారిపాలెం గ్రామ జనసేనపార్టీ అధ్యక్షులుగా నియమితులైన బస్వల.వెంకటకృష్ణ గ్రామ జనసేనపార్టీ నాయకులు అభిమానులు అభినందించారు,జనసేనపార్టీ ఎన్నికల గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాజుపాలెం మండలజనసేనపార్టీ తరుపున జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన బస్వల శైలజ సేవలను గుర్తుచేసుకున్నారు ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ మండలం అధ్యక్షులు తోట.నరసయ్య ,వారిచర్ల.వెంకన్నబాబు,బస్వల.బాబు,నీలం.విష్ణు, బస్వల.గాంధీ,తలారి.వెంకటేశ్వర్లు, వేపురి.కన్నయ్య,తోట. చుక్కయ్య, తోట.వెంకట శివరావు,కడియం.శంకర్రావు మరియు జనసేనపార్టీ అభిమానులు పాల్గొన్నారు...

# వంట ఏజెన్సీ కార్మికులకు అన్యాయం చేయొద్దు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 09: మధ్యాహ్న భోజన పథకం బాధ్యతలను అక్షయ పాత్రకు ఇవ్వవద్దని మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీ కార్మిక సంఘం జిల్లా నాయకులు లలిత కుమారి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో వంట ఏజెన్సీ కార్మిక సంఘం సమావేశం జరిగింది. లలిత కుమారి మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ళుగా ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి పాఠశాలల్లో పిల్లలకు వంట చేసి పెడుతున్నామని చెప్పారు. నెలవారీగా బిల్లులు రాకపోవడంతో అప్పులు పాలు అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తమని పదిమంది చేస్తారని ఆశతో ముందుకు సాగుతున్నామని అన్నారు. తమకు సక్రమంగా గౌరవ వేతనం ఇవ్వకపోయినా, బిల్లులు సకాలంలో చెల్లించకపోయి నా, ఎంతో బాధ్యతగా వంట చేసి పెడుతున్నామని వివరించారు. అలాంటి వంట ఏజెన్సీల నిర్వీర్యం చేసి అక్షయపాత్రను పెట్టాలని చూడటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోని కావాలని కోరారు. ప్రభుత్వం స్కూళ్లలో అక్షయపాత్రను ప్రవేశపెడితే దానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని చెప్పారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పి మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల నోటికాడ కూడు తీయడం సరికాదన్నారు. పేదల జీవితాలతో చెలగాటం ఆడిన ఏ ప్రభుత్వము రాణించిన చరిత్ర లేదన్నారు. అసంఘటిత కార్మికులకు సిఐటియు అండగా నిలుస్తుందని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని స్కూళ్లలో వంట ఏజెన్సీ కార్మికులను వేధింపులకు గురి చేయడం సరికాదని అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు తక్షణమే జోక్యం చేసుకుని వంట ఏజెన్సీ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వంట ఏజెన్సీ కార్మిక సంఘం నాయకులు సమ్మక్క, కుమారి,, సుందరమ్మ పాల్గొన్నారు.

# ఆధునిక వైద్య సేవలు పేదలకు చేరువ కావాలి



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 09: గన్నవరం ముసునూరు కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన స్మైల్ అండ్ షైన్ డెంటల్ కేర్ ఆసుపత్రిని శనివారం ఎం బీ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్నవరం ప్రాంతంలో పేద ప్రజలకు వైద్య సేవలు అందించిన ఘనత దివంగత డాక్టర్ సి ఎల్ రాయుడు కే దక్కిందని గుర్తు చేశారు. ఆనాడు గుర్రబ్బండి పై వెళ్లి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించి ఎనలేని కీర్తిని సముపార్జించినట్లు ఆయన తెలియజేశారు. మళ్లీ రాయుడు బాటలో డెంటల్ కేర్ ఆస్పత్రి వైద్యులు పయనించాలని, పేదలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి అని ఆయన పేర్కొన్నారు. ప్రముఖ కవి గురజాడ చెప్పినట్లుగా వట్టి మాటలు కట్టిపెట్టి గట్టిమేల్ తలపెట్టవోయ్ అన్నట్లుగా గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజలకు ఆధునిక దంత వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు స్మైల్ అండ్ షైన్ వైద్యుల కృషి చేయాలని పిన్నమనేని కోరారు. జస్టిస్ ఎస్. చిన్న బాబు మాట్లాడుతూ వైద్యరంగంలో మార్పులు వేగవంతంగా జరుగుతున్నాయని, వాటిని అందిపుచ్చుకొని సామాన్యులకు మేలు జరిగేలా వైద్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పార్థసారథి, డాక్టర్ మూస, గన్నవరం మాజీ ఎమ్మెల్యే ముసునూరు రత్న బోసు, ఆంధ్ర లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్పి రామరాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై నరసింహారావు, సీనియర్ న్యాయవాది అనుమోలు వెంకటేశ్వరరావు, ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకట్రావు, సీనియర్ లెక్చరర్ లెనిన్ బాబు, స్మైల్ అండ్ షైన్ ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ సంపత్ కుమార్ రాజు, డాక్టర్ శ్రావ్య చందన పాల్గొన్నారు.

### ఈనెల 17న పీపుల్స్ వార్ వ్యవస్థాపకుడు కేజీ సత్యమూర్తి 10వ సంస్కరణ సభ



పొన్నూరు ఏప్రిల్9 (ప్రజా పాలన ప్రతినిధి) :ఈ నెల17 వ తేదీన పీపుల్స్ వార్ వ్యవస్థాపకుడు ప్రముఖ విప్లవ కవి కేజీ సత్యమూర్తి 10 సంస్కరణ సభ ఆదివారం ఒంగోలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరుగుతుందని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుల కోసం అనేక రచనలు రాయటంతో పాటు వారిలో చైతన్యం తెచ్చే దిశగా ముందుకు సాగిన కేజీ సత్యమూర్తి ఆదర్శనీయుడని అన్నారు. మన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సైతం అనేక అవమానాలకు గురైన ఈ సమాజంలో దళితుల ఆత్మగౌరవం కాపాడటం తోపాటు భూస్వామి సమాజంతో పోట్లాడిన ఘనత కేజీ సత్యమూర్తి కే దక్కుతుందన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం తన జీవితాన్ని కోల్పోయిన సత్యమూర్తి అంబేద్కర్ నిజమే జీవన మార్గం గా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విముక్తి చిరుతల కక్షి పార్టీ జాతీయ అధ్యక్షులు చిదంబరం ఎంపీ తోల్ తిరుమా వళవన్, అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్, దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, నాయకులు మేడం భాగ్య రావు, మాల మహాసభ అధ్యక్షులు మల్లెల వెంకట్రావు , రచయితలు తదితరులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల వెంకట్రావు, రాజేష్ వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనపై జాతీయ సదస్సుకు నిడమానూరు సర్పంచ్ శీలం రంగారావు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్09: ఆజాదీకా అమృత్ మహొాత్సవ్లో భాగంగా ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో సుపరిపాలనపై జరగనున్న జాతీయ స్థాయి సదస్సుకు విజయవాడ రూరల్ మండలం నిడమానూరు సర్పంచ్ శీలం రంగారావు ఎంపికయ్యారు. అలాగే ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ నాథ్ తోపాటు రూరల్ మండల ఈఓఆర్డీ బీఎల్వీ శేషగిరిరావు కూడా జాతీయ సదస్సులో పాల్గొనే అవకాశం లభించిది. ఈ మేరకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ నుంచి ఆహ్వానం వచ్చింది.రాష్ట్రం నుంచి మొత్తం 16 మంది సభ్యుల బృందం జాతీయ సదస్సులో పాల్గొనేందుకు పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధిశాఖ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ శాంతి ప్రియా పాండే అనుమతి ఇచ్చారు.రాష్ట్రం నుంచి ఇద్దరు ప్రజా ప్రతినిధులు,14 మంది అధికారులను ఎంపిక చేయగా వారిలో నిడమానూరు సర్పంచ్ శీలం రంగారావు,పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ నాథ్,రూరల్ ఈఓఆర్డీ శేషగిరిరావు ఉండటం విశేషం సర్పంచ్ రంగారావు 2010 ఏప్రిల్లో పంచాయతీరాజ్ జాతీయ దినత్సోవాన్ని పురస్కరించుకుని ఢీల్లీలో జరిగిన జాతీయ సదస్సులోనూ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారు. ఏడాది క్రితం జరిగిన పంచాయతీ ఎన్నికలలో రెండోసారి రంగారావు ఎన్నికవ్వగా,మరోసారి జాతీయ సదస్సులో పాల్గొనే అవకాశం లభించడం విశేషం.సర్పంచ్ రంగారావు,కార్యదర్శి ప్రకాష్ నాథ్ 11న న్యూఢిల్లీ చేరుకుంటారు.12న స్కోప్ కన్వెన్షన్ సెంటర్లో గుడ్ గవర్నెన్స్ పై జరిగే సదస్సులో రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థపై మాట్లాడనున్నారు.రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ రాక మునుపు నెలకొన్న పరిస్థితులు.సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత మార్పులు ప్రభుత్వ పథకాల అమలు తదితర వాటిపై సదస్సులో రంగారావుకు మాట్లాడే అవకాశం లభించింది. నిడమానూరు సర్పంచ్ రంగారావు జాతీయస్థాయి సదస్సుకు ఎంపిక కావడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## శాశ్వత భవనాలకు స్థలాలను పరిశీలించిన కలెక్టర్



భీమవరం, ఏప్రిల్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) : పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కేంద్రంగా పాలనకు శాశ్వత భవనాల నిర్మాణాలకు భీమవరం మండలం భీమవరం ఆర్.టి.సి డిపో, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, తహశీల్దారు భవనాలు తదితర స్థలాలను శనివారం జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. వీటికి సంబంధించిన మ్యాపులను పట్టణానికి వాటి మధ్య ఉన్న దూరాలను కలెక్టరు అధికారుల నుండి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఏప్రిల్ 4 వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా13 నూతన జిల్లాలు ఏర్పడి పాలన జరుగుతున్నదని అందులో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కేంద్రంగా పాలన సాగుతోందని ఆమె తెలిపారు. శాశ్వత భవనాల నిర్మాణం కొరకు ఈరోజు భవనాలు, స్థలాలను పరిశీలన చెయ్యడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు వివిధశాఖల కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మాణం చేసేంతవరకు శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ లో ఏర్పాటు చేసి జిల్లా కలెక్టరు కార్యాలయంతో పాటు వివిధ కార్యాలయాల నుండే జిల్లా పాలన జరుగుతుందని కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు వెంట ఆర్డివో దాసి రాజు, ఏఎంసి చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, తహశీల్దార్ ఏవి రమణారావు, ఆర్టీసి డిపో మేనేజరు జి.మహేంద్ర, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ కు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు: వైఎస్ఆర్ నాయకులు తలారి నాని



నరసరావుపేట.ఏప్రిల్ 9 (ప్రజా పాలన ప్రతినిధి) :నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లాకు మొట్ట మొదటిసారిగా పల్నాడు జిల్లాకు మొదటిసారిగా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తలారి నాని కృతజ్ఞతలు తెలిపారు. నరసరావుపేట ను జిల్లా చేసినందుకు సీఎం జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా సీఎం జగన్ కలిసిన తలారి నాని శాలువాతో సత్కరించ బోగా తిరిగి అదే శాలువాతో తలారి నాని మెడలో వేసిన సీఎం జగన్. ఈ సందర్భంగా తలారి నాని మాట్లాడుతూ తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శాలువాను తన మెడలో వేయడంతో చాలా సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ కి , ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అను హాస్పిటల్లో ఎండోక్రైనాలజీ సేవలు

**అత్యాధునిక వైద్య సేవలను అందరికీ అందుబాటులోకి తేవడమే తన లక్ష్యమని పేర్కొన్న అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ జి. రమేష్**




విజయవాడ,ప్రజాపాలన: నూతనంగా ప్రారంభిస్తున్న ఎండోక్రైనాలజీ విభాగం గురించి వివరించేందుకు ఎనికేపాడులోని అను ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూరో అండ్ కార్డియాక్ సైన్సెస్ నందు శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ జి. రమేష్ మాట్లాడుతూ డాక్టర్ భాను ప్రవీణ్ సారథ్యంలో ఎండోక్రైనాలజీ సేవలను ఆరంభిస్తున్నట్లు ప్రకటించారు. యూకేలో 12 ఏళ్ల అనుభవం కలిగిన డాక్టర్ ప్రవీణ్, ఎండోక్రైనాలజీ, హార్మోన్ల అసమతుల్యత, మధుమేహవ్యాధి తదితర సమస్యలకు అత్యున్నత చికిత్సలను అందిస్తారని డాక్టర్ రమేష్ తెలిపారు. అనంతరం డాక్టర్ వరుపుల భాను ప్రవీణ్ మాట్లాడుతూ అత్యుత్తమ వైద్య సేవలకు ప్రఖ్యాతిగాంచిన అను గ్రూపులో భాగం కావడం తనకెంతో సంతోషంగా ఉందని అన్నారు. అను హాస్పిటల్ ఎండోక్రైనాలజీ విభాగం ద్వారా షుగర్, బీపీ, థైరాయిడ్, అధిక బరువు, ఎముకలు గుల్లబారడం, కొలెస్ట్రాల్ సమస్యలు, మహిళల్లో ఋతుక్రమ సమస్యలు, పిల్లల్లో ఎదుగుదల లోపాలు, నపుంసకత్వం, యుక్తవయసులో హార్మోన్ సమస్యలు, అవాంఛిత రోమాలు, పీసీవోడీ తదితర సమస్యలకు ప్రపంచశ్రేణి సాంకేతికతో, అత్యున్నత స్థాయి వైద్య చికిత్సలను అందిస్తామని చెప్పారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ జి. శ్రీదేవి మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు అత్యాధునిక డయాబెటిక్ కేర్ సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అత్యంత అనుభజ్ఞులైన వైద్య బృందం ఆధ్వర్యంలో మధుమేహరోగులకు సమగ్రమైన చికిత్సలను అందిస్తున్నామని పేర్కొన్నారు. షుగర్ పేషేంట్లలో ఎక్కువగా కనిపించే డయాబెటిక్ ఫుట్ సమస్యకు తమ హాస్పిటల్ నందు అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నట్లు డాక్టర్ శ్రీదేవి తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్, ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ ఎం. భవానీ శంకర్, డయాబెటిక్ ఫుట్ సర్జన్ డాక్టర్ సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచార గృహంపై దాడి.. ముగ్గురు అరెస్ట్



పొన్నూరు ఏప్రిల్9 (ప్రజా పలన ప్రతినిధి) : పొన్నూరు మండలం కట్టెంపుడి అడ్డరోడ్డు వద్ద ఉన్న గృహంలో వ్యభిచారం నిర్వహిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు పొన్నూరు రూరల్ భాగ్య రాజు, సిబ్బంది తో కలిసి వెళ్లి విచారించగా కటెం పూడి గ్రామము లో దేవరకొండ లక్ష్మీ కొన్ని రోజులు క్రితం ఇంటిని అద్దె తీసుకొని వ్యభిచారం నిర్వహిస్తోందని సమాచారంతో శుక్రవారం రాత్రి ఇంటిలో రైడ్ చేయగా బొడపాడు గ్రామానికి చెందిన విటుడు గొప్ప రాజు సురేష్ , పెద్దిరెడ్డి రజినీ అనే అమ్మాయి వ్యభిచారం చేస్తూ పట్టుబడ్డారు. ఇరువురు తోపాటు లక్ష్మి అనే ఆమె అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. వారి వద్ద నుండి నిరోద్ ప్యాకెట్ లు రూ.10 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ




పొన్నూరు ఏప్రిల్9 (ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు నియోజకవర్గం లో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు కిలారి వెంకట రోశయ్య చేతుల మీదగా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగినది. 8 మందికి రూ. 3,79, లక్షల రూపాయలు చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రోశయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నగదును వైద్య ఖర్చులకు వాడుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కార్య సిద్ధి ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 09: గుడివాడ మండలం చిన్న ఎరుకపాడులోని శ్రీ అష్టలక్ష్మి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అరవై ఎనిమిది అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహం, మూడు అడుగుల మరకత శ్రీ కార్య సిద్ధి ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట వేడుకలు దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి పర్యవేక్షణలో అత్యంత వైభవంగా జరిగాయి.దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి పర్యవేక్షణలో నిర్వహించిన విగ్రహాల ప్రతిష్ట వేడుకల్లో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. తొలుత వేడుకల్లో పాల్గొన్న భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణ చేసిన సచ్చిదానంద స్వామి, ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ముహూర్త సమయానికి మరకత శ్రీ కార్య సిద్ధి ఆంజనేయ స్వామి వారి విగ్రహం, శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహాలను ప్రతిష్టించిన సచ్చిదానంద స్వామి కుంభాభిషేక పూజలను నిర్వహించారు. అనంత విశ్వం ఉన్నంతవరకు గుడివాడ పరిసరప్రాంతాలు ప్రజలను అభయాంజనేయ స్వామి సంరక్షిస్తూ ఉంటారని సచ్చిదానంద స్వామి అన్నారు. శ్రీరామనవమి పర్వదినం ముందురోజు స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట వేడుకలు నిర్వహించడం ఎంతో శుభసూచకమని ఆయన పేర్కొన్నారు. ఉండి ఎమ్మెల్యే దండు శివరామరాజు, జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు ప్రతిష్ట వేడుకల్లో పాల్గొని, శ్రీ ఆంజనేయ స్వామి వారికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సత్యసాయి జ్ఞానబోధ ట్రస్ట్ ఆధ్వర్యంలో అఖండ అన్నసమారాధన నిర్వహించారు.

## వ్యాధి సోకిన ప్రాంతాల్లో ముందస్తు చర్యలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్09: గుడివాడ పురపాలక సంఘ కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో కమిషనర్ సంపత్ కుమార్ మీడియాతో మాట్లాడారు. పట్టణ పరిధిలో డయేరియా కేసులు నమోదు కావడంతో , వ్యాధి సోకిన ప్రాంతాల్లో అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. వ్యాధి ప్రబలిన ప్రాంతాల్లో తాగునీటి శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపగా , నిటిలో ఎటువంటి కలుషితం లేనట్లు రిపోర్టులు వచ్చాయని ఆయన చెప్పారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని కమిషనర్ తెలియజేశారు. ప్రస్తుత వేసవికాలం దృష్ట్యా ప్రజలు కూడా తగు జాగ్రత్తలు తీసుకుంటూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని ఆయన సూచించారు.

# చరిత్రలో నిలిచిపోయేలా జగనన్న కాలనీల నిర్మాణం

## మంత్రి శ్రీరంగనాథరాజు



ఉండి, ఏప్రిల్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) : చరిత్రలో నిలిచిపోయేలా జగనన్న కాలనీలను తీర్చిదిద్దాలని నిరుపేదల కళ్ళల్లో ఆనందాన్ని చూడాలని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఉండి మండలం యండగండి గ్రామంలోని జగనన్న మూడు లేఅవుట్లను శనివారం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతితో కలసి మంత్రి శ్రీ రంగనాథరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలు ఇండ్ల నిర్మాణాలు వేగవతం చేస్తున్నామని, జగనన్న కాలనీలలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పరిష్కరించి నిర్మాణాలు వేగవంతం చేయాలని అన్నారు. అన్ని లేఅవుట్లలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యంగా వాటర్ వర్క్స్ ,డ్రైనేజీ, విద్యుత్, లెవిలింగ్ తదితర మౌళిక సదుపాయాలు కల్పించి ఎటువంటి పనులు పెండింగ్ లేకుండా పూర్తికావాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అప్రోచ్ రోడ్లను జాతీయ ఉపాధి హామీ పనుల నిధులతో చేపట్టాలని పరిష్కారం కాని వాటిని మాత్రమే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని మంత్రి తెలిపారు. లబ్ధిదారులకు అవసరమైన సిమెంటు, స్టీల్ ,ఇసుకను అందుబాటులో ఉంచామని, త్వరితగతిన బిల్లులు చెల్లించాలని ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని అధికారులకు మంత్రి శ్రీ రంగనాథరాజు సూచించారు. కలెక్టరు పి.ప్రశాంతి మాట్లాడుతూ నూతన జిల్లాలో ఇళ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేసి అనుకున్న సమయానికి లక్ష్యాలు సాధించాలని స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో లబ్ధిదారుల మనోభావాలకు అనుగుణంగా పూర్తి చెయ్యాలని ఆమె అన్నారు. జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా జగనన్న లేవుట్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అర్బన్ ప్రాంతాల్లో ఆపథకం వర్తించదు కనుక ప్రత్యేక నిధుల ద్వారా ఆపనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజు, ఆర్డీవో దాసి రాజు, ఉండి నియోజకవర్గ ఇంచార్జి గోకరాజు.రామరాజు, హౌసింగ్ డీఈఈ బి.వి. రమణ, ప్రత్యేక అధికారి మురళీకృష్ణ, తహశీల్దారు ఏ. కృష్ణజ్యోతి, యంపిడివో యన్. యం గంగాధరరావు, డిఈ పి. శివరామరాజు, గ్రామ సర్పంచ్ జి. చినకృష్ణమూర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న సైనికులు వాలంటీర్లు..: ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు ఏప్రిల్9 (ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో శనివారం వార్డు వాలంటీర్లకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి రోశయ్య పాల్గొని సేవా వజ్ర ఇద్దరు, సేవా రత్న ఐదుగురు, సేవా మిత్ర 300 మందికి అవార్డు లు ప్రధానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా కుల, మత ,వర్గ ,ప్రాంత, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సేవలను ప్రజల వద్దనే అందిస్తూ ఎండైనా వానైనా కరోనా కష్టాల్లో సైతం వెన్ను చూపక ప్రజా సేవ చేసిన వాలంటీర్లకు అభినందనీయులు తెలిపారు. మొత్తంగా జగనన్న సైనికులు 2.30 లక్షల మంది ఉన్నారని అన్నారు. ప్రభుత్వం క్షేమ పథకాలను ప్రజల వద్దకే తీసుకువెళ్లే సైనికులకు ప్రతి ఏటా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహకాలతో ఉత్సాహం నింపుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ అవార్డులు అందించటం తమ అదృష్టమని అన్నారు. రెండవ ఏడాది కూడా వాలంటీర్ల ప్రోత్సాహానికి ప్రభుత్వం పొన్నూరు ప్రాంతానికి 31.60 లక్షలు నగదు పురస్కారం అందించడంతో పాటు సర్టిఫికెట్, శాలువ ,బ్యాడ్జి, మోడల్ అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రోత్సాహాన్ని వాలంటీర్లు ప్రతి ఒక్కరు వినియోగించుకొని అంకితభావంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎన్. రాధ, డి ఈ ఆకుల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు బొద్దులూరి రంగారావు, వెంకటేశ్వర్లు, వార్డు వాలంటీర్లు పాల్గొన్నా రు. అనంతరం ఏర్పాటు చేసిన భోజనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి, కమిషనర్ ఎన్. రాధా స్వయంగా వాలంటీర్లకు భోజనాలు వడ్డించి అందరిని ఆశ్చర్యపరిచారు.

## పోన్నపాటి పేరెడ్డి చారిటబుల్ ట్రస్టు అధ్వర్యంలో వాలంటీర్లకు సన్మానం



నరసరావుపేట.ఏప్రిల్ 9 (ప్రజాపాలన ప్రతినిధి): పొన్నపాటి పేరెడ్డి చారిటబుల్ ట్రస్టు వారి ఆద్వర్యంలొ లింగంగుంట్ల 1,2 గ్రామ సచివాలయము లలో సేవలు అందించిన వాలెంటీర్లకు లింగంగుంట్ల లోని ట్రస్టు కార్యాలయము వద్ద వాలెంటీర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమం శనివారం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొన్నపాటి ఈశ్వరరెడ్డి హాజరయ్యారు.. ఈ సంధర్భంగా ఈశ్వరరెడ్డీ మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో వాలెంటీర్లు చేస్తున్న సేవలు అమోఘమైనవి..ఇలాంటి అవార్డులు గ్రామానికి ఇంకా ఎన్నో టెచ్చుకొవాలని వాలెంటీర్ల కు ఆయన పిలుపు ఇచ్చారు... ట్రస్టు కార్యాలయ ఆవరణలో వజ్ర అవార్డు గ్రహీత భవనం శ్రీనివాసరెఢీ,రత్న అవార్డు గ్రహీత అఫ్రిన్, సేవామిత్ర అవార్డు గ్రహీత గంగిరెడ్డి వెములమ్మ లను సాలువాలతో గనంగా సన్మానించి మెమొంటొలును ట్రస్టు చైర్మన్ పొన్నపాటి విజయ క్రిష్ణా రెడ్డి వారికి అందచెసారు..ఈ కార్యక్రమం లో నాయకులు కామిరెఢి నాగిరెడ్డీ, నంద్యాల సత్యన్నారాయణ రెడ్డి, వెంకట అప్పారెడ్డి , నారాయణ రెడ్డి, విద్యా కమిటి చైర్మన్ కాసిరెడ్డి,పాపిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, భాస్కర రెడ్డి, లింగంగుంట్ల 1, 2 గ్రామ సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు..

## మాదిగ జాతి కోసం బాధ్యతగా పనిచేయాలి



నరసరావుపేట.ఏప్రిల్ 9(ప్రజాపాలన ప్రతినిధి) :మాదిగ జాతి కోసం బాధ్యతగా పనిచేయాలని ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేయాలని గుంటూరు జిల్లా ఎమ్మార్పీఎస్ ఎస్ జిల్లా అధ్యక్షుడు చింతిరాల మీరయ్య మాదిగ నూతన కమిటీకి పిలుపునిచ్చారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజీవ మాదిగ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.యం.రమేష్ మాదిగ ఆదేశాల మేరకు (గుంటూరు జిల్లా) కొత్త పల్నాడు జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ ఆధ్వర్యంలో శనివారం నరసరావుపేటలో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. %వీ=ూూ% నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్షుడిగా మోదుగుల ప్రేమకుమార్ మాదిగను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మీరయ్య మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గ పదవీ బాధ్యతలను మీపై ఉన్న నమ్మకం తోటి రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు ఈ పదవీ బాధ్యతలకు మీకు అప్పజెప్పడం జరిగిందని, రానున్న రోజులలో యస్.సి. వర్గీకరణ కోసం నిరంతరం. మన మాదిగ జాతి కోసం బాధ్యతగా తూచా తప్పకుండా పని చేయమని మీరయ్య కోరారు. నాపై నమ్మకం ఉంచి నియోజకవర్గ అధ్యక్షుడి పదవి నాకు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులైన బుంగ సంజీవ మాదిగ కి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యం.రమేష్ మాదిగ కి, గుంటూరు పల్నాడు జిల్లా అధ్యక్షులు చింతిరాలు మీరయ్య మాదిగ కి, ప్రేమ్ కుమార్ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మీరయ్య మాట్లాడుతూ ఏప్రియల్ 14న జరుగబోయే భారత రాజ్యాంగ నిర్మాత యస్.సి., యస్.టి., బి.సి. మైనార్టీల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి జిల్లా మొత్తం వాడవాడలా, గడప గడపన ఆయన జయంతిని ఘనంగా నిర్వహించాలని %వీ=ూూ% ఆధ్వర్యంలో మీరయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో జిల్లా అధికార ప్రతినిధి కొండెపోగు మురళీదాస్ మాదిగ, టౌన్ అధ్యక్షులు నందిగం ప్రసంగి మాదిగ, నందిగం రోశయ్య, కొండెపోగు కన్నా, గోపి, మోషే, అంకం ఏసు, గాలి ముట్టి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కసుకర్రు లో అరబిందో 104 ఉచిత వైద్య సేవలు



పొన్నూరు ఏప్రిల్ 9(ప్రజాపాలన ప్రతినిధి) : పొన్నూరు మండలం కసుకర్రు గ్రామం లో శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆరంభిందో104 వైద్య సేవలు అందించడం జరిగింది.ఈ వైద్య సేవలలో భాగం గా 60 మంది కి దయాబెటిక్, బీపీ,థైరాయిడ్,ఫిట్స్ వంటి దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడే రోగులకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. మలేరియా,డెంగ్యూ ప్రబలకుండా ప్రజలలో అవగాహన కల్పించారు. ఆరోగ్య అధికారి డాక్టర్ సిద్ధిక్ ప్రజల ఆరోగ్యాన్ని ఉద్దేశించి ఇటువంటి సేవలని ప్రజలు విరివిగా వినియోగించుకొని మెరుగైన ఆరోగ్యం పొందాలని సూచించారు. ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలకు తగు రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు చేసిఆహార నియమాల పట్ల సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో డీఈవో హర్ష , శేకర్, ఏఎన్ఎం మనిమ్మ ,ఎం ఎల్ హెచ్ స్వాతిలక్ష్మి ఆశ వర్కర్స్ వెంకటరమణ, వనజాక్షి, సరోజని పాల్గొన్నారు.

## ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 09:కృష్ణా జిల్లా,పామర్రు నియోజకవర్గం,తోట్లవల్లూరు మండలంలి ఈ రోజు (09/22) న మండలంలోని వల్లూరుపాలెం గ్రామంలో కృష్ణానది కరకట్ట వద్ద నూతనంగా నిర్మించిన మేరీ మాత ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్న మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## పాఠశాలలో ఎంఈఓ వార్షిక తనిఖీలు



పిట్టలవాని పాలెం ఏప్రిల్ 09(భవనం వారి పాలెం)ప్రజాపాలన: మండల పరిధి భవనం వారి పాలెం గ్రామపంచాయతీ పరిధి లోని పాత రెడ్డిపాలెం, కోమలి పంచాయతీ ఎస్సి కాలని గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాల ల ను మండల విద్యాశాఖ అధికారి ఉయ్యూరి వెంకటేశ్వరరావు వార్షిక తనిఖీలు నిర్వహించారు. శనివారం ఎం ఈ ఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యా ప్రమాణాల గురించి అడిగి తెలుసుకొని మెరుగుపరచాలి అన్నారు. పాఠశాలలోని మధ్యాహ్నం భోజన పథకం జగనన్న గోరుముద్ద మెనూ అమలును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫారిద, రాజకుమారి,సీఆర్పీలు ముసలయ్య, స్రవంతి కమల పాల్గున్నారు.

## ప్రజలే మిమ్మల్ని పీకేశారు: ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు ఏప్రిల్ 9(ప్రజా పాలన ప్రతినిధి) :గత ఎన్నికల్లో ప్రజలే మిమ్మల్ని పీకి పక్కన పెట్టారని అయినా కూడా ప్రతిపక్షాలకు బుద్ధి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పై బురదజల్లే కార్యక్రమం చేపట్టటం సిగ్గుచేటని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఉన్నాయని ఆందోళన చేపడుతున్న ప్రతిపక్షాలు ఒక్కసారి దేశంలో విద్యుత్ పరిస్థితి ఎలా ఉందో తెలుసుకొని మాట్లాడాలని ఎద్దేవా చేశారు. దేశవ్యాప్తంగా విద్యుత్ కోతలు ఉన్నాయని 53% బొగ్గు తోనే విద్యుత్ ఉత్పాదన జరుగుతుందని ఆయన గుర్తు చేశారు .ఇటీవల ఉక్రెయిన్ యుద్ధం వలన బొగ్గు దిగుమతులు ఆగిపోయాయని గుర్తు చేశారు. లేనిపోని అసత్యాలతో దత్తపుత్రుడు అజ్ఞానంతో ప్రకటనలు గుప్పించడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇప్పటికే వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా ప్రభుత్వం విద్యుత్ సంక్షోభం పై వివరణ ఇచ్చిందని గుర్తు చేశారు. కొన్ని రోజులలో విద్యుత్ సంక్షోభం తొలగిపోయి రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని ఆయన ఈ సమావేశంలో ధీమా వ్యక్తం చేశారు.

## పల్నాడు జిల్లా ఎస్పి శివ శంకర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నాయకులు



నరసరావుపేట.ఏప్రిల్ 9(ప్రజాపాలన ప్రతినిధి) :జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ప్రోగ్రెస్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా.నాయకులు.. పల్నాడు జిల్లా ఎస్పీ శివ శంకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ యూనియన్ నాయకులు,ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పగడాల రమేష్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిగం సుధీర్ బాబు, జిల్లా సెక్రెటరీ జానీ ,యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు పాల్గొని...పల్నాడు ఎస్పీ కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## వాసవి కుటుంబ సురక్ష పథకం చెక్కుల పంపిణీ



చీరాల,ఏప్రిల్ 9, ప్రజాపాలన : వాసవి క్లబ్ వనిత, వనిత క్షీరపురి – చీరాల, వాసవి క్లబ్ వనిత ఈపూరు పాలెం, వాసవి క్లబ్ వనిత నరసాయపాలెం, ల సంయుక్త ఆధ్వర్యంలో, వాసవి కుటుంబ సురక్ష పథకం కింద, ఏడు కుటుంబాలకు సుమారు రూ 4.80 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన,వాసవి క్లబ్స్ జిల్లా గవర్నర్ బండారు శబరీష్ గుప్తా చేతుల మీదగా, లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ శబరీష్ గుప్తా మాట్లాడుతూ, వాసవి కుటుంబ సురక్ష పథకం కింద సభ్యులుగా చేరిన వారికి,వాసవి క్లబ్స్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు ఐఈసి ఆఫీసర్ కె.వి.సుదర్శనం, తమ్మన పవన్ కుమార్, కే రవి, శ్రీనివాసరావు, శ్రీరామ్ నాగేశ్వర కృష్ణకాంత్, శివప్రసాద్, నాగూర్, మోహన్, దుర్గ మహేశ్వరి, త్రిపుర సుందరి, సుబ్బారావు, వెంకట సుబ్బరామయ్యతదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన వాసవి క్లబ్స్ జిల్లా గవర్నర్ శబరీష్ గుప్త



చీరాల, ఏప్రియల్ 9, ప్రజాపాలన : సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా, చీరాల మండలం ఈపురుపాలెంలో, వాసవి క్లబ్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన, చలివేంద్రాన్ని వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ బండారు శబరీష్ గుప్త ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు, చలివేంద్రం ఉపయోగపడుతుందని, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో, మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిం చేందుకు, ప్రణా ళికలు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకలు: ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్



నందిగామ ఏప్రిల్ 9 ప్రజాపాలన ప్రతినిధి: మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ జన్మదినం సందర్భంగా ఆయన ఐతవరం నివాసంలో జన్మదిన వేడుకలు ఘ నంగా ని ర్వహించారు ఈ జన్మదిన వేడుకలకు స్థానిక ఎమ్మె ల్యే జగన్ మోహన్ రావు హాజరై ఆయనకు జ న్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు ఈసందర్భంగా మొండితోక జగన్ మోహన్ రావు మాట్లాడుతూ కృ ష్ణ ప్రసాద్ ఇలాంటి ఎన్నో జన్మదిన కార్యక్రమాలు భ విష్యత్తులో ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో న రస రావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరికోత యంత్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



నందిగామ ఏప్రిల్ 9 ప్రజా పాలన ప్రతినిధి: మండలం లోని కంచల గ్రామంలో వై.యస్.ఆర్.యంత్ర సేవ ప థకం ద్వారా ప్రభుత్వం నుండి సబ్సిడీ పై రైతు గ్రూ పుకు మంజూరైన వరి కోత యంత్రం హార్వెస్టర్ ను శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు శ నివారం ప్రారంభించారు. ఈ సందర్భంగ్గా ఆయన మాట్లాడుతూ ఈ వరి కోత యంత్రం రైతులకు ఎంత గానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు ఇదం తా ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వల్ల సాధ్యపడు తుందని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో గ్రామ రైతులు –వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పా ల్గొన్నారు.

## నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు రక్షణ వై య స్సార్ బీమా: ఎమ్మెల్యే మొండితోక జగన్



వీరులపాడు ఏప్రిల్ 9 ప్రజాపాలన ప్రతినిధి: వీరుల పాడు మండలం లోని జుజ్జూరు గ్రామంలో ప్రభుత్వం నుంచి మంజూరైన వైయస్సార్ భీమా లబ్దిదారులు కుటుంబాలకు మంజూరు పత్రాలను – చెక్కులను శా సనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో సంపాదించే వ్యక్తిని కో ల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేదల కు టుం బాలకు రక్షణ కల్పించేందుకు ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ బీమా అందజే స్తున్నా రని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరులపాడు ఎంపీపీ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ ,వైస్ చైర్మన్ ,సొసైటీ అధ్యక్షు లు, గ్రామ సర్పంచ్ ,షేక్ కార్పొరేషన్ డైరెక్టర్, మండల పార్టీ అధ్యక్షులు , పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పా ర్టీ నాయకులు పాల్గొన్నారు.

# బోర్డ్ ఆఫ్ స్టడీస్ తో బి ఇ డీ కళాశాలలకు ఇబ్బంది లేదు

### తూర్పు పశ్చిమ గోదావరి ప్రైవేట్ బి.ఇ.డీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సెక్రెటరీ సువర్ణ కుమార్

గోకవరం ప్రజా పాలన విలేకరి ఏప్రిల్ 8: నన్నయ విశ్వవిద్యాలయంకు అనుబంధ అయినప్పటి నుండి ఇప్పటి వరకు బి ఇ డీ కళాశాలలు రికార్డులు మూల్యాంకనం పారదర్శకంగా జరుగుతుందని, ఏ కళాశాల బోర్డ్ ఆఫ్ స్టడీస్ వలన ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని తూర్పు పశ్చిమ గోదావరి ప్రైవేట్ బి.ఇ.డీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సెక్రెటరీ బొడ్డు సువర్ణ కుమార్ అన్నారు. శుక్రవారం గోకవరం మండలం కృష్ణుని పాలెం పంచాయతీ పరిధిలోని హాన్నా కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హాన్నా విద్యాసంస్థల అధినేత, తూర్పు పశ్చిమ గోదావరి ప్రైవేట్ బి.ఇ.డీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సెక్రెటరీ బొడ్డు సువర్ణ కుమార్ మాట్లాడుతూ బి ఇ డీ కళాశాలలు ప్రాథమికంగా విద్యా కళాశాలల నియంత్రణ మండలి అయినా యన్, సి ,టి,ఇ ద్వారా గుర్తింపు పొంది యూనివర్సిటీ అనుమతులతో నిర్వహించడం జరుగుతుందన్నారు. బి ఇ డీ కళాశాలలు యన్ సి టి ఇ నిర్దేశించిన ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఏ పీ యస్ సి హెచ్ ఇ తో రూపొందించబడిన విద్యా ప్రణాళిక అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బీఈడీ కళాశాలలో తరగతులు నిర్వహిస్తాయన్నారు. బోధన సంబంధిత కార్యక్రమాల నిర్వహణకు ప్రతి విశ్వవిద్యాలయం ఒక బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఏర్పాటుచేసి దానిద్వారా బోధన మూల్యాంకన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. బోర్డ్ ఆఫ్ స్టడీస్ అధికారులకు, రికార్డుల మూల్యాంకన సభ్యులకు బి ఇ డీ కళాశాలల యాజమాన్యం ఎటువంటి డబ్బులు చెల్లించలేదు అన్నారు . విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని బి ఇ డీ కళాశాలల యాజమాన్యం సిబ్బంది పూర్తి పారదర్శకతతో పని చేసన్తూ ముందుకు వెళుతూ ఉంటే కొన్ని పత్రికల్లో మాత్రం అవాస్తవాలను ప్రచురిస్తున్నారు అని ఆరోపించారు. ఇటువంటి నిరాధారమైన వార్తలతో బి ఇ డీ కళాశాలలో చేరే విద్యార్థులు ఆందోళనకు గురై మానసికంగా ఇబ్బందికి గురి అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. అలాగే బి ఇ డీ కళాశాల యాజమాన్యం సిబ్బంది యొక్క భవిష్యత్తు ప్రమాద కరంగా మారే అవకాశం ఉందన్నారు.

## కరెంటు కోతలపై సిపిఎం నిరసన




నరసాపురం, ఏప్రిల్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) : కరెంటు కోతలు ఆపాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి కోర్టు వీధి వరకు నిరసన ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కరెంటు కోతలు ఆపాలని నిత్యం కరెంటు కోతలతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని ప్రజలకు సక్రమంగా కరెంటు ఇవ్వలేని చేతగాని ప్రభుత్వం అంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కౌరు పెద్దిరాజు, పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ కరెంటు కోతలతో రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం అన్యాయమని అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కొరతను భర్తీచేసి ప్రజలకు నాణ్యమైన విద్యుతును అందజేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని వారు విమర్శించారు. నిత్యం కరెంటు కోతవల్ల వ్యాపారులు, పరిశ్రమలు, గృహావసరాలు, ఆస్పత్రులలో కరెంటు కోత వలన ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనున్న చిన్న రాష్ట్రాల్లో నిత్యం కరెంటు అందుతుందని అన్ని రకాల వనరులు కలిగిన మన రాష్ట్రానికి ఈదుస్థితి ఏమిటని వాపోయారు. తక్షణం ప్రభుత్వం ఇతర రాష్ట్రాల నుండైనా కరెంటును కొనుగోలు చేసి రాష్ట్ర ప్రజలకు కరెంటు కోతలు లేకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొక్కా శ్రీనివాసు, జల్లి రామ్మోహన్రావు, గుబ్బల చిన్ని, పట్టణ కమిటీ సభ్యులు మంచిలి నీలకంఠం, పొన్నాడ రాము, బూడిద జోగేశ్వరరావు, కేతినీడి వెంకటేశ్వరరావు, మొహమ్మద్ అజిత్, కె నరేష్, బి.అప్పారావు, పి మల్లేష్, పొన్నాని అప్పలనాయుడు పాల్గొన్నారు.

## పర్చూరు మండల తెలుగురైతు అధ్యక్ష కార్యదర్శులు గా లక్ష్మణుడు, నాగేశ్వరరావు





పర్చూరు, ఏప్రియల్ 09, ప్రజాపాలన : పర్చూరు మండలం తెలుగు రైతు అధ్యక్ష, కార్యదర్శులుగా పర్చూరుకు చెందిన గద్దె లక్ష్మణుడు, దేవరపల్లికి చెందిన గోనుగుంట.నాగేశ్వరరావులు నియమితులయ్యారని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు ప్రకటించారు. తెలుగు రైతు ఉపాధ్యక్షులుగా ఇనగల్లుకు చెందిన యనమదల సాంబశివరావు, చెరుకూరుకు చెందిన ఎడ్ల నారాయణస్వామి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎడారిపల్లికి చెందిన బిరుదు నాగభూషణం, బోడవాడకు చెందిన కన్నెగంటి బాలమురళి, ఏదుబాడుకు చెందిన నిజాంపట్నం శేషాద్రి, కార్యదర్శులు గా గర్నెపూడికి చెందిన పాపాబత్తిన రమేష్, అన్నంబోట్ల వారి పాలెంకి చెందిన పంగులూరి దిలీప్ కుమార్, గోరంట్లవారిపాలెంకి చెందిన దొడ్డి శ్రీనివాసరావు లను నియమిం చారు. కార్యవర్గ సభ్యులుగా వీరన్న పాలెంకు చెందిన ఇంకోట్ల శ్రీనివాసరావు,నూతలపాడుకు చెందిన మురికిపూడి ఎల్లయ్య, గొల్లపూడికి చెందిన రేగులగడ్డ ఎలియా, తిమ్మరాజు పాలెంకు చెందిన తొండెపు సాంబయ్య, ఉప్పుటూరుకు చెందిన షేక్ మొహిద్దీన్‌షా లను నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, రైతు శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## చీరాలలో వ్యవసాయం లాభసాటిగా ఉండాలనేదే ఎమ్మెల్యే ధ్యేయం - ఆర్ బి కే చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, ఏప్రియల్ 09, ప్రజాపాలన : చీరాలలో వ్యవసాయం లాభసాటిగా ఉండాలనేదే ధ్యేయంగా, తద్వారా రైతులందరూ సంతోషంగా ఉంటారనే లక్ష్యంతో, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఆయన తనయుడు వైసిపి యువ నేత కరణం వెంకటేష్ లు కృషి చేస్తు న్నారని, ఆర్ బి కే చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. వ్యవసాయ సలహా మండలి సమావేశం చీరాల మండలంలోని షాధిఖానాలో జరి గింది. ఈ సమావేశంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, మండలవ్యవసాయఅధికారిణి సుమతి,పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేసారు.రైతులకు రబీ ధాన్యం కొనుగోలు విధానం మీద మరియు సి హెచ్ సి గ్రూపులకు ట్రాక్టర్లు ఇచ్చే విధానం మీద, కౌలు రైతు కార్డు విధానం మీద అజెండాలో చేర్చి తీర్మానం చేశారు. రైతులు తెలిపిన సమస్యలను, ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, మరియు వైసిపి యువ నేత వెంకటేష్ బాబు ల దృష్టికి తీసుకెళ్లి, సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని భరోసా కల్పించారు . కార్యక్రమంలో బోర్డు సభ్యులు బుర్ల చిన్నవెంకటేశ్వర్లు, గండూరీ వెంకట్రావు, నల్లబోతు రేఖ,గవిని యానాదిరావు పాల్గొన్నారు.

## టెక్ మహీంద్రాకు 26గురు సెయింట్ ఆన్స్ విద్యార్థులు ఎంపిక



చీరాల, ఏప్రియల్ 09, ప్రజాపాలన : చీరాల సెయింట్ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి విద్యార్థులు 26మంది,టెక్ మహీంద్రా కంపెనికు ఎంపికైనట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, మరియు కరస్పాండెంట్ యస్, లక్ష్మణరావు సంయుక్తముగా తెలియజేశారు. ఇటీవల టెక్ మహీంద్రా కంపెని వారు నిర్వహించిన పాంగణ ఎంపికలలో, కళాశాలలో బి.టెక్ ఆఖరి సం. చదువుతున్న 26 గురు విద్యార్థులు ఎంపికయ్యారని, కళాశాల ప్రిన్సిపాల్ డా. మొయిద వేణుగోపాలరావు తెలిపారు. సి.యస్. ఇ విభాగము నుండి 13 మంది, ఇ.సి.ఇ విభాగము నుండి 11మంది, యం.సి.ఎ నుండి ఇద్దరు ఎంపికయ్యారని తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యార్థులకు సం.నకు రు. 3.6 లక్షల వేతనము మరియు ఇతర సౌకర్యాలు కలుగ జేస్తారని, కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి నూతల పాటి పూర్ణ చంద్రరావు తెలిపారు. టెక్ మహీంద్రా కంపెని ఆఫ్ క్యాంపస్ ఎంపికలలో, ఎంపికైన విద్యార్థులకు, సి.యస్.ఇ విభాగాధిపతి డా.పి. హరిణి, ఇ.సి.ఇ.విభాగాధిపతి డా.కె.జగదీశ్ బాబు, యం.సిఎ విభాగాధిపతి డా.సి. హరికిషన్ మరియు వివిధ విభాగాధిపతులు, మరియు అధ్యాప కులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## అనారోగ్యం పాలైన పలువురు తెదేపా కార్యకర్తలను పరామర్శించినమాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామఏప్రిల్9ప్రజాపాలనప్రతినిధి: పట్టణంలో 12 వ వార్డు నందు ఇటీవల కాలంలో అనారోగ్య కా రణంతో విజయవాడ హాస్పిటల్ నందు చికిత్స పొంది చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న పగడాల రామా రావుని గుండె శస్త్రచికిత్స చేయించుకొని చికిత్స అ నంతరం ఇంటికి చేరుకున్న తొగాటి చంద్రమౌళిని ప రామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను మాజీ శాస నసభ్యు రాలు తంగిరాల సౌమ్య అడిగితెలుసుకు న్నారు ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తె దేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటలలో రెండు కేసులను చేదించిన బాపట్ల జిల్లా సిబ్బందికి ఎస్.పి వకుల్ జిందాల్ అభినందనలు




బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి: 24 గంటలలో రెండు కేసులను చేదించిన బాపట్ల జిల్లా సిబ్బందికి ఎస్.పి వకుల్ జిందాల్ అభినందనలు తెలిపారు. బాపట్లలో మీడియా సమావేశంలో జిల్లా ఎస్.పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ.... ఈనెల 8న శుక్రవారం ఉదయం రేపల్లె పట్టణంలో జరిగిన హత్య కేసును ఇరవై నాలుగు గంటలలో ఛేదించి నిందుతుడ్ని అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. అదే విధంగా శుక్రవారం బాపట్ల పట్టణంలోని ఇస్లాంపేటలో జరిగిన దొంగతనం కేసులో నిందితులను రెండు గంటలలో అదుపులోకి తీసుకోవడం జరిగిందని, ఈ రెండు కేసుల్లో జాప్యానికి తావియకుండా సత్వరమే చేదించిన బాపట్ల జిల్లా పోలీసులను అభినందించిన జిల్లా ఎస్.పి వకుల్ జిందాల్. డీఎస్పీ ఎ. శ్రీనివాసరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన పొత్తూరి, కొవ్వలి



నరసాపురం, ఏప్రిల్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) : తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, తెదేపా యువనేత, ఎన్నారై కొవ్వలి రామ్మోహన్ నాయుడులు శనివారం పలువురిని పరామర్శించారు. నరసాపురం మండలం బియ్యపుతిప్ప గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు తిరుమాని కృష్ణ సతీమణి ఇటీవల అనారోగ్యంతో మరణించారు వారి కుటుంబాన్ని పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహన్ నాయుడులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టణానికి చెందిన పి.డి శంకర్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా వారి కుటుంబ సభ్యులను రామరాజు, రామ్మోహన్ నాయుడు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుగ్గిలపు సూర్యనారాయణ, భోగిరెడ్డి ముత్యం, జక్కం కాశీ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ సీపీ నాయకుడు గుమిడి మృతి



పొన్నూరు ఏప్రిల్9 (ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు మండలం వెల్లలూరు గ్రామంలో వైయస్సార్ సిపి నాయకులు గమిడి శ్రీనివాసరావు అకాల మరణ చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కిలారి రోశయ్య వెల్లలూరులోని గుమిడి శ్రీనివాసరావు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం నింపారు. వైసీపీ నాయకుడు ఆకుల వెంకటేశ్వరరావు, గ్రామ వైసిపి నాయకులు పాల్గొని శ్రీనివాస రావు పార్థివదేహానికి నివాళులర్పించారు.



## యంగ్ టైగర్ తో కొరటాల డేట్ ఫిక్స్!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. 'ఆర్ ఆర్ ఆర్' సెట్స్ లో ఉండగానే కొరటాల స్క్రిప్ట్ ని యంగ్ టైగర్ లాక్ చేసారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కావాలి. కానీ ఇంతలో తారక్ 'ఆర్ ఆర్ ఆర్' ప్రమోషన్ లో బిజీగా ఉండటంతో వీలు పడలేదు. తాజాగా సినిమా షూటింగ్ ముహూర్తం ఖారరైనట్లు సమాచారం. ఈనెలాఖరు నుంచి తారక్-కొరటాల రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించడానికి సమాయత్తం అవుతున్నారుట. హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీలో ఓ భారీ కాలేజ్ సెట్ ని నిర్మిస్తున్నారుట. గత కొన్ని రోజులుగా కొరటాల టీమ్ ఈ సెట్ పైనే వర్క్ చేస్తున్నట్లు సమాచారం. ఈ సెట్ నిర్మాణానికి భారీగానే బడ్జెట్ వెచ్చించినట్లు సమాచారం. మరి ప్రత్యేకంగా కాలేజ్ సెట్ నే వేస్తున్నారు? కాబట్టి కాలేజ్ బ్యాక్ డ్రాప్ లో వచ్చే సన్నివేశాలు సినిమాలో కీలకం కానున్నాయని భావించొచ్చు. మరి ఎన్టీఆర్ ని స్టూడెంట్ గా చూపించబోతున్నారా? కాలేజ్ సెట్ ప్రత్యేకత ఏంటి? అన్నది కొరటాల రివీల్ చేస్తే గాని తెలియదు. ప్రస్తుతం కొరటాల 'ఆచార్య' రిలీజ్ హడావుడిలో ఉన్నారు. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా తెరకెక్కించిన సినిమా ఇప్పటికే రిలీజ్ కావాల్సింది. కానీ షూటింగ్ డిలే..కరోనా వేరియేంట్ల కారణంగా ఇన్నాళ్లు వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈనెల 29న రిలీజ్ ముహూర్తంగా ఫిక్స్ చేసారు. భారీ అంచనాల మధ్య సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుంది. దాదాపు 140 కోట్ల బడ్జట్ తో చిత్రాన్ని నిర్మించారు. రిలీజ్ సమయం దగ్గర పడటంతో కొరటాల ప్రచారానికి సంబంధించిన పనుల్లో నిమగ్నమైనట్లు సమాచారం. ఈ సినిమా రిలీజ్ అనంతరం కొరటాల ఫ్రీ అయిపోతారు. అలాగే తారక్ 'ఆర్ ఆర్ ఆర్' సక్సెస్ ని ఆస్వాదిస్తున్నారు. పార్టీలంటూ బిజీ బిజీగా గడుపుతున్నారు. 'ఆర్ ఆర్ ఆర్' రిలీజ్ అయితే ఇవన్నీ ఓ కొలిక్కి వచ్చేస్తాయి. అటుపై కొరటాల-తారక్ షూట్ లో జాయిన్ అవుతారు. గతంలో ఇదే కాంబినేషన్ లో తెరకెక్కిన 'జనతా గ్యారేజ్' బ్లాక్ బస్టర్ అయిన సంగతి తెలిసిందే. తారక్ కెరీర్ లోనే భారీ వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇప్పుడా రికార్డుని మళ్లీ ఇదే కాంబినేషన్ బ్రేక్ చేస్తుందన్న అంచనాలున్నాయి.

## 'ఆచార్య'.. మెగా పోస్టర్ తో ట్రైలర్ అప్డేట్..!

మెగాస్టార్ చిరంజీవి హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం "ఆచార్య". ఇందులో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ స్పెషల్ రోల్ లో కనిపించనున్నారు. తొలిసారిగా మెగా తండ్రీకొడుకులు స్క్రీన్ షేర్ చేసుకున్న పూర్తి స్థాయి సినిమాపై అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన 'ఆచార్య' ప్రచార చిత్రాలు - గ్లిమ్స్ - టీజర్ మంచి స్పందన తెచ్చుకున్నాయి. అలానే 'లాహే లాహే' 'నీలాంబరి' 'సానా కష్టం' సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. అయితే చాలా రోజులుగా ఈ సినిమా నుంచి సరైన అప్డేట్ రాకపోవడంతో ఫ్యాన్స్ తీవ్ర నిరాశ చెందుతున్నారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్నా ప్రమోషన్స్ చేయడం లేదంటూ 'ఆచార్య' నిర్మాతలను ట్రోల్ చేస్తూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున పోస్టులు పెడుతున్నారు. రెగ్యులర్ గా అప్డేట్స్ ఇవ్వకపోవడం వల్ల జనాల్లో ఇంట్రెస్ట్ తగ్గిపోతుందని.. అసలు అనుకున్న సమయానికి సినిమా విడుదలవుతుందా లేదా అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే అభిమానుల మొర ఆలకించిన "ఆచార్య" మేకర్స్.. తాజాగా సాలిడ్ అప్డేట్ తో వచ్చారు. ట్రైలర్ విడుదల తేదీని ప్రకటించడమే కాదు.. ఓ స్పెషల్ పోస్టర్ ని వదిలారు. మెగా ఫినామినా రాక కోసం తేదీ సెట్ చేయబడింది.. ఆచార్య ట్రైలర్ ఏప్రిల్ 12న రాబోతోందని తెలిపారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన అనౌన్స్ మెంట్ పోస్టర్ లో చిరంజీవి - రామ్ చరణ్ లు ఇంటెన్స్ గా కనిపిస్తున్నారు. చిరు మొహానికి కసాయపు తివాచీ కట్టుకొని కోపంగా చూస్తుండగా.. నక్సలైట్ గెటప్ లో చెర్రీ చేతిలో తుపాకీ పట్టుకొని అడవిలో ఎవరినో వేటాడటానికి బయలుదేరినట్లు కనిపిస్తున్నాడు. ఈ మెగా పోస్టర్ ఫ్యాన్స్ ని విపరీతంగా ఆకట్టుకుంటోంది. ట్రైలర్ కోసం వేచి ఉండలేకపోతున్నామని కామెంట్స్ పెడుతున్నారు. నక్సలిజం బ్యాక్ డ్రాప్ లో కొరటాల శివ తనదైన మార్క్ సందేశాత్మక అంశాలతో కమర్షియల్ ఎంటర్టైనర్ గా 'ఆచార్య' చిత్రాన్ని తీర్చిద్దుతున్నారు. ఇందులో చిరంజీవి సరసన కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటించగా.. చరణ్ కు జోడీగా పూజా హెగ్డే కనిపించనుంది. రెజీనా కాసాండ్రా - సంగీత ప్రత్యేక గీతాల్లో నర్తించగా.. సోనూసూద్ - జిషు సేన్ గుప్తా - వెన్నెల కిశోర్ - పోసాని కృష్ణ మురళి - తనికెళ్ళ భరణి - సౌరవ్ లోకేష్ - అజయ్




తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. కొణిదెల ప్రొడక్షన్స్ సమర్పణలో మ్యాట్నీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నిరంజన్ రెడ్డి భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మణిశర్మ సంగీతం సమకూరుస్తున్నారు. తిరునవుక్కరసు సినిమాటోగ్రఫీ అందించగా.. సురేష్ సెల్వరాజన్ ప్రొడక్షన్ డిజైనింగ్ చేశారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 'ఆచార్య' చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 29న విడుదల చేయనున్నారు.

## ఓటిటిలో "అఖండ" బ్లాస్ట్..సౌత్ లోనే టాప్ సినిమాగా.!




నందమూరి నట సింహం నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన లేటెస్ట్ లాస్ట్ చిత్రం "అఖండ". బాలయ్య మరియు దర్శకుడు బోయపాటి శ్రీను ల కాంబినేషన్ లో తెరకెక్కిన ఈ హ్యాట్రిక్ మాస్ చిత్రం అన్ని అంచనాలు అందుకొని భారీ విజయాన్ని నమోదు చేసింది. మరి థియేటర్స్ లో బ్లాస్టింగ్ హిట్ ని నమోదు చేసిన ఈ సినిమా తర్వాత ప్రముఖ ఓటిటి యాప్ డిస్నీం హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కి వచ్చి సెన్సేషనల్ హిట్ గా నిలిచి అక్కడా రికార్డు స్థాయి రెస్పాన్స్ అందుకొంది. మరి లేటెస్ట్ గా అయితే ఓటిటిలో అఖండ సెన్సేషన్ ఎలా ఉందో నేషనల్ లెవెల్ లో తెలిసింది. గత ఏడాది నుంచి వచ్చిన పలు భాషల సినిమాలు అందులోని డైరెక్ట్ ఓటిటి రిలీజ్ అయ్యినవి థియేట్రికల్ గా వచ్చినవి కూడా కలిపిన జాబితాలో అఖండ చిత్రం దక్షిణాదిలో టాప్ పెర్ఫామర్ గా నిలిచి రికార్డు సెట్ చేసింది. మొత్తానికి అయితే ఓటిటి లో కూడా అఖండ జాతర ఓ రేంజ్ లో నమోదు అయ్యిందని చెప్పాలి.

## దర్శకమణితో దర్శకధీర ఆర్య సుక్కూ




సౌతిండియా లెజెండరీ దర్శకుడిగా మణిరత్నం పాపులారిటీ గురించి తెలిసిందే. జయాపజయాలతో సంబంధం లేకుండా గౌరవం అందుకుంటున్న వెటరన్ మణిరత్నం ప్రస్తుత పరిస్థితిలో నెమ్మదిగా సినిమాల రూపకల్పన చేస్తున్నారు. ఇక ఇండియన్ సినిమాకే యూనిక్ టెక్నిక్ ని నేర్పిన గురువుగా ఆయనను ఇతర భాషల దర్శకులు టెక్నీషియన్స్ ఎంతో గౌరవిస్తారు. అయితే అంతటి దిగ్గజంతో కలిసి దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి.. ఆర్య సుక్కూ కనిపించడం అభిమానుల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇంతకీ ఆ ముగ్గురు కలిసారు.. ఏం జరగబోంది? అంటూ క్యూరియాసిటీ పెరిగింది. ప్రస్తుతం అందుకు సంబంధించిన ఫోటోలు వైరల్ గా మారాయి. అయితే ఆ ముగ్గురూ దేని కోసం కలిసారు అంటే.. సీఐఐ దక్షిణ్ సౌతిండియా మీడియా అండ్ మీడియా ఎంటర్ టైన్ మెంట్ సమ్మిట్ ఆరంభ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేశారు. ఆ సమయంలో అలా తీరిక వేళ పిచ్చా పాటీ మాట్లాడుతూ రాజమౌళి- సుకుమార్ ఇలా కెమెరా కంటికి చిక్కారు. ఈ సమ్మిట్ లో దక్షిణాది ప్రముఖ సెలబ్రిటీలు చాలామంది పాల్గొన్నారు. అన్నట్టు ఆ ముగ్గురూ గ్రేట్ టెక్నీషియన్స్ గా పాపులరయ్యారు. హాలీవుడ్ తరహాలో ఏదైనా భారీ ప్రాజెక్ట్ కి పని చేస్తారా? జురాసిక్ పార్క్- అవెంజర్స్ లో సంచలనం అయ్యే సిరీస్ ని ప్లాన్ చేస్తారా..! అంటూ అభిమానుల మైండ్ లో డౌట్స్ పుట్టుకొచ్చాయి. ఒకవేళ అదే నిజమైతే ఇండియా బెస్ట్ ఫ్రాంఛైజీని క్రియేట్ చేయడం సాధ్యమవుతుందేమో!

## 'సలార్' కు ఆ అవసరం.. అవకాశం లేదు : ప్రశాంత్ నీల్



కేజీఎఫ్ సినిమా తో పాన్ ఇండియా దర్శకుడిగా మారిపోయిన ప్రశాంత్ నీల్ ప్రస్తుతం కేజీఎఫ్ 2 ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే పనిలో ఉన్నాడు. దేశ వ్యాప్తంగా సినిమా ను భారీ ఎత్తున ప్రమోట్ చేయడం ద్వారా భారీ వసూళ్లను టార్గెట్ చేశాడు. కేజీఎఫ్ కు పది రెట్ల యాక్షన్ సన్నివేశాలతో పాటు మాస్ ఎలివెంట్స్ మరియు ఎమోషన్స్ ఈ సినిమాలో ఉంటాయని దర్శకుడు ప్రశాంత్ నీల్ చెబుతున్నాడు. కేజీఎఫ్ 2 సినిమా షూటింగ్ పూర్తి అయ్యి విడుదలకు కరోనా అడ్డు రావడంతో.. ఆ గ్యాప్ లో ప్రభాస్ తో సలార్ సినిమా ను ప్రశాంత్ నీల్ మొదలు పెట్టాడు. ఇప్పటికే 30 శాతం వరకు షూటింగ్ పూర్తి అయినట్లుగా సమాచారం అందుతోంది. సలార్ లో కూడా యాక్షన్ సన్నివేశాలు హాలీవుడ్ సినిమాలను తలపిస్తాయి అంటూ మేకర్స్ బల్ల గుద్ది మరీ చెబుతున్న నేపథ్యంలో అభిమానుల్లో పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ప్రశాంత్ నీల్ ఎలా అయితే కేజీఎఫ్ ను రెండు భాగాలుగా చేశాడో అలాగే సలార్ ను కూడా రెండు పార్ట్ లుగా చేసే ఉద్దేశ్యంతో ఉన్నట్లుగా సోషల్ మీడియాలో పుకార్లు పెద్ద ఎత్తున షికార్లు చేశాయి. ప్రస్తుతం మీడియాలో కూడా ఆ విషయమై జోరుగా ప్రచారం జరగడంతో దర్శకుడు ప్రశాంత్ నీల్ స్వయంగా మీడియా ముందు సీక్వెల్ విషయమై క్లారిటీ ఇచ్చాడు. సలార్ 2 సినిమా ఉద్దేశ్యం పై స్పష్టంగా చెప్పుకొచ్చాడు. కేజీఎఫ్ 2 ప్రమోషన్ కార్యక్రమంలో ప్రశాంత్ నీల్ మాట్లాడుతూ.. సలార్ సినిమా కథకు సీక్వెల్ అవసరం లేదని.. ఆ కథ విషయంలో అసలు సీక్వెల్ కు అవకాశం లేదని.. ఏదో మార్కెట్ కోసం లేదా వసూళ్ల కోసం రెండు పార్ట్ లుగా సలార్ ను చేయాలనే ఉద్దేశ్యం ప్రస్తుతానికి తనకు లేదని చెప్పుకొచ్చాడు. కథను లాగి తీయడం ద్వారా ప్రేక్షకుల నుండి విమర్శలు తప్ప మరేం లేదు అనేది కూడా ఆయన అభిప్రాయం. రాధేశ్యామ్ బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడటం తో ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా 'సలార్' సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. ఖచ్చితంగా మరోసారి పాన్ ఇండియా స్థాయిలో సలార్ సినిమా తో తన స్టార్ డమ్ ను నిరూపించుకుంటాడని ప్రభాస్ అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అన్ని అనుకున్నట్లుగా జరిగి ఉంటే సలార్ ఇప్పటికే విడుదల అవ్వాల్సి ఉంది. కాని కరోనా మరియు ఇతరత్రా కారణాల వల్ల ఇప్పటి వరకు కేజీఎఫ్ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాలేకపోయారు.. అది ఎప్పుడు వస్తుందో అనే క్లారిటీ కూడా లేదు. ప్రభాస్ సలార్ తో పాటు ఆదిపురుష్.. ప్రాజెక్ట్ కే మరియు స్పిరిట్ చిత్రాల్లో కూడా నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమా ల తేదీల విషయంలో స్పష్టత రాలేదు కదా.. కనీసం వీటి రిలీజ్ ఆర్డర్ కూడా తెలియడం లేదు.




"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్


## వరుణ్ తేజ్ "గని" ఓటిటి రిలీజ్ కి డేట్ ఫిక్స్..?

టాలీవుడ్ యంగ్ హీరో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటించిన లేటెస్ట్ అవైటెడ్ సినిమా "గని". కొత్త దర్శకుడు కిరణ్ కొర్రపాటితో చేసిన ఈ బాక్సింగ్ బ్యాక్ డ్రాప్ డ్రామా నిన్ననే రిలీజ్ అయ్యింది. వరుణ్ తేజ్ నుంచి ఎప్పుడో రావాల్సిన ఈ సినిమా డీసెంట్ టాక్ తెచ్చుకొని థియేటర్స్ లో రన్ కొనసాగిస్తోంది. మరి ఇదిలా ఉండగా ఇప్పుడు ఈ సినిమా ఓటిటి రిలీజ్ కి సంబంధించి లేటెస్ట్ అప్డేట్ తెలుస్తుంది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులని "ఆహా" వారే కొనుగోలు చెయ్యగా దీనిని ఈ ఏప్రిల్ నెలలోనే




స్ట్రీమింగ్ తీసుకురానున్నట్టు తెలుస్తుంది. మరి ఈ టాక్ ప్రకారం అయితే ఈ ఏప్రిల్ 29న ఈ చిత్రం ఓటిటి లో వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది. మరి దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రంలో సాయీ మంజ్రేకర్ హీరోయిన్ గా నటించగా థమన్ సంగీతం అందించాడు. అలాగే అల్లు బాబీ మరియు సిద్ధూ ముద్ద లు నిర్మాణం అందించారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com